Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS FRIDAY, 5-5-1944 No 30

'జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి'

షియా తెగ ముస్లిముల తీర్మానం

లక్నో, మే 3:

అఖిలభారత షియా రాజకీయ మహాసభ కేంద్ర స్థాయీ సంఘం సయ్యద్ అలీ జహీర్ గారి అధ్యక్షతన సమావేశమై పాకిస్థాన్, గాంధీ సంఘం నిర్గుణాధికారాన్ని గురించి ఒక ముఖ్యమైన తీర్మానాన్ని చేసింది. ఈ తీర్మానంలోని సారాంశం "దేశంలో ఏ భాగంలోనైనా ఏక సంప్రదాయాన్ని అనుసరిస్తూ నివసించే ఒకే తెగ ప్రజ నివసిస్తున్నట్లయితే, అట్టి ప్రజలకు స్వయం నిర్ణయాధికారం వుండవలసిందే ముస్లింలీగ్ కోరుతున్న పాకిస్థాను భారత దేశ రాజకీయ స్వాతంత్ర్య సాధనకు అడ్డుపడడానికి వీల్లేదు".

పాకిస్థాను విభాగంలో షియా తెగ ముస్లిముల పరిస్థితి ఏమిటో జనాభా నివ్వాలని సంప్రతించి తెలుసుకోడానికి తమ అధ్యక్షుడు సయ్యద్ అలీ జహీర్‌కు ఈ కేంద్ర స్థాయీ సంఘం వారు అధికారం ఇచ్చారు. ఈ సంఘం మరుసటి సమావేశంలో సయ్యద్ అలీ జహీర్ తన సంప్రతింపుల ఫలితాన్ని తెలియజేయాలట.

భారతదేశాన్ని ప్రస్తుతం అవహించి వున్న నిరాశాభావాన్ని, నిస్పృహను గురించి మరొక తీర్మానాన్నిగూడా ఈ సంఘంవారు చేశారు. రాజకీయ ప్రతిష్టంభనను తక్షణమే పరిష్కరించవలసిన అవసరమని ఇందులో పొందుపరిచారు. భారతదేశంపై జరుగుతున్న దండయాత్రను జయప్రదంగ ప్రతిఘటించడానికి ప్రజల మనోనిబ్బరం ప్రదర్శించాలి. యుద్ధం బలపడాలనీ, ఇందుకు ప్రతిష్టంభన పరిష్కరింపబడాలనీకూడా ఈ తీర్మానంలో తెలియజేశారు. ప్రజాభిప్రాయాన్ని బలపరచడంకోడానికీ, దేశంలో సామరస్యభావాన్ని సృష్టించడానికి ప్రభుత్వం నాయకులను విడుదల చేయాలనీ, తద్వారా మత సమస్యాపరిష్కారానికి సహాయపడాలనీ కూడా ఈ సంఘం హెచ్చరిక చేస్తున్నది. కేంద్రంలో జాతీయ ప్రభుత్వాన్ని ప్రజలపట్ల బాధ్యతవహించే జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనీ రాష్ట్రాలలో 93 వ సెక్షను కింద పాలన అంతం కావాలనీ కూడా వీరు కోరుతున్నారు. (యు ప్రె)

జర్మను పహారాదళాల సంరంభం

మిత్రదళాల ప్రతిఘటన

ఇటలీ, మే 3:

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు చెబుతున్నాడు.

పంచమసేన రంగంలో కాసినోకు యీశాన్యమున 10 మైళ్ల దూరములో సాన్ బెనెడెటోకు దక్షిణముగా మన సేనలు శత్రు పహారాదళాలు జరిపిన రెండు దాడులను తిప్పగొట్టెను. గారిగ్లియానో ఎగువభాగములో శత్రువు సాన్ ఆడ్రియాకు దక్షిణముగా 1½ మైలు దూరమున శతఘ్నుల సహాయంతో ఒక కొండమీద జరిపిన దాడిని మిత్రసేనలు ప్రతిఘటించి శత్రుప్రయత్నం భగ్నమొనర్చెను.

ఆడ్రియాటిక్ కోస్తాలో జర్మనులు ఒట్టోనాపైకి మళ్లీ ఫిరంగులు ప్రేల్చారు. మిత్రశత్రువులు క్రెబియోపైకి సూటిగా కాల్చబడెను.

విమానదాడులు

మిత్రవిమానాలు నిన్నటి రోజున ఉత్తర మధ్య ఇటలీ ప్రాంతాలలో రైల్వే లక్ష్యాలపై ముఖ్యంగా దెబ్బతీసెను. ఒర్విటో, మార్సిగ్లియానో, కాంపోడీమార్టే అను స్థలములలో వంతెనలను కొండల్ మెరియోల్, పార్మా, ఫానో అను చోట్లలో రైల్వేయార్డులను, స్పెజియా రేవును మన విమానాలు బాంబు చేసెను. డాన్టెషియా తీరాన శత్రువావలమీద విమానదాడులు జరిగెను. ఒక శత్రువిమానం ఆరు మిత్ర విమానాలు నష్టమైనవి. రాయిటరు

జర్మను పరిశ్రమలలో స్పెయిను జనం

రష్యావార్తా సంస్థ ఆరోపణ

మాస్కో, మే 3:

జర్మనీ యుద్ధపరిశ్రమలను నడిపించడానికి స్పెయినులో నుండి వేలాది జనాన్ని తీసుకపోతున్నారని సోవియటు వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది. మాడ్రిడ్ (స్పెయిను ప్రధాన నగరం) నుంచి ఈ వార్త తెలిసినట్లు కూడా చెల్లడి జేయబడినది.

పసిఫిక్‌లో బ్రిటిష్ సేనలు: నౌకలు

పాల్గొంటున్నవని అడ్మిరల్ విల్సన్ ప్రకటన

లండన్, మే 3:

నైరుతి పసిఫిక్ రంగంయుద్ధాలలో బ్రిటిషువారికలు, బ్రిటిషు సేనలు కూడా పాల్గొంటున్నవని రియర్ అడ్మిరల్ విల్సన్ (అడ్మిరల్ హెరాల్డు స్టార్క్‌కింద ప్రధాన సైనికోద్యోగి) ప్రకటిస్తున్నాడు. అడ్మిరల్ స్టార్క్ అమెరికను నౌకాదళాధిపతి.

అడ్మిరల్ విల్సన్ ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నాడు: "జపాను నౌకలు సింగపూర్, ఆంబోయినా, లోయెలైన స్థానాలకు, జపాను చుట్టూవున్న సముద్ర జలాలలోకి పలాయనమైనవని నా అభిప్రాయం. ఇటీవలవరకు వీటికి ట్రక్ ప్రధాన ఆశ్రయంగా వుండేది. పెర్ల్ హార్బర్ సంఘటన అనంతరం జపానువారు రెండు పెద్దయుద్ధ ఓడలను నష్టపోయారు.

నష్టాన్ని జపానువారు భర్తీచేసుకోగలిగారు. క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు లేనందువల్లనే, జపాను నౌకలు బాహ్య రక్షణ స్థానాల నుంచి విధిలేక వెళ్లిపోయి వుంటవని. జపాను వాణిజ్య నౌకాబలంలో మూడవ వంతు ముంచబడి వుంటుంది.

సప్లయిలు అందజేసే ప్రయత్నాలు భగ్నమొనర్చబడెను

న్యూగినీ, మే 3:

న్యూగినీ, న్యూబ్రిటను, న్యూఐర్లాండు సాలమన్సు యిత్యాది ప్రదేశాలలో మిత్రసేనలచే చుట్టబడిన జపాను స్థావరాలకు యుద్ధసామగ్రిని సైన్యబలమును అందజేయుటకుగాని లేదా ఆ స్థావరాలనుండి తమ సైన్యాలను ఖాళీ చేసేందుకుగాని జపానువారు గావించిన యత్నాలను మిత్ర విమానాలు, టార్పెడోబోట్లు భగ్నపరుస్తున్నవని యీవారం ఒక ప్రత్యేక ప్రకటన తెలుపుతున్నది. మనవారు ఏప్రిలుమాసంలో 1942 శత్రుకోస్తా నావలను చిన్నపడవలను ముంచారు. 3548 నావలను చెడగొట్టారు. తత్ఫలితంగా శత్రువు తన స్థావరాలకు సప్లయి చేరవేయుటగాని లేదా అక్కడనుండి ఖాళీచేయుటగాని వీలైంది కాదు. రూటర్

లండన్, మే 3:

కరెన్సీ, విమానయానం, సప్లయిలు ఇత్యాది సంగతులు చర్చించే అంతర్జాతీయ సభలకు స్వతంత్రంగా సామ్రాజ్యదేశాలు ప్రతినిధులను పంపవచ్చునని బ్రిటిషు ఉపప్రధాని ఆట్లీ నేడు తెలియజేసెను.

విటమిన్-డి, లోహము సమృద్ధిగా కలవు

అస్థిపాలరోగమన్న, బ్లాస్కోలో ముఖ్యమయిన విటమిన్-'డి' లోహము దగినంత మోతాదులో వున్నవి. వీనిలో ఈ రెండు సమపాళ్లలో కలిసినవి. ఇది ఉన్నతశ్రేణి శిశువులకు శ్రేష్ఠమయిన ఆహారము.

SUNSHINE Glaxo

సన్‌షైన్ గ్లక్సో

ఆక్సిజన్‌తోనిండిన ఇనుపసిలిండరులు గురించిన వివరములు 4 లక్షణాల స్టాంపులతో పంపబడును. చేరు, అడ్రసు విలేఖడరులోపల విడువబోవుచున్న ప్రాయము. కాపీ. టి. హాన్లర్ అండ్ కో, లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 202 బొంబాయి

గాంధిజీని విడుదల చేయడం ప్రభుత్వవిధి

దేశప్రజల ఆందోళన: ప్రముఖుల ప్రకటనలు

బొంబాయి, మే 3:

భారతన్యాయకసంఘాధ్యక్షుడగు ప్రాణలాల్ నాన్జీగారు దేశమునందలి రాజకీయ పరిస్థితులను గూర్చి ప్రస్తావించుచు తత్సంఘసభలో నిట్లు చెప్పిరి:—

ప్రతిష్టంభనము నంతమొందింపవలెనని ప్రభుత్వమువారు హృదయపూర్వకముగా కోరుచున్నయెడల వెంటనే సాలలలో నున్న కాంగ్రెసునాయకులను కలిసికొనుటకు బాధ్యతగల కొంతమందిని పంపుటొక్కటే మార్గము. గాంధిమహాత్ముని ఆరోగ్యము ఆందోళన కరంగావున్నది. వెంటనే, ఆలస్యము కాకముందే, మహాత్ముని విడుదలచేయవలెనని భారతప్రజలందరు ఏకకంఠమున, సర్వశక్తులు కోరుచున్నారు.

పి. సి. జోషీ ప్రకటన

బొంబాయి, మే 3:

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అయిన పి. సి. జోషీగారు ఇలా ప్రకటిస్తున్నారు: గాంధిజీ ఆరోగ్యమును గురించి వచ్చే వార్తలు ఆందోళనకరముగా నున్నవి. భారతజాతికి ఆయన నాయకత్వము, జీవితము పెన్నిధి. ఆయనను నిర్బంధంలో ఉంచటం, ఆయన జీవితంతో చెలగాటం ఆడటము భారతప్రజలను నిస్సహాయులను చేయుటను, వృద్ధుడైన ఈ నాయకుని ఆరోగ్యవిషయంలో నిర్లక్ష్యంగా వుండటం రణరంగంలో ఎప్పుడూ సాధించలేనటువంటి విజయమును జపాన్‌వారికి లభింపచేయుటయే. ఔచిత్యము, కారుణ్యము, దేశరక్షణ, మిత్రరాజ్యాల మంచిపేరు వీటికి ఆయనను విడుదల చేయటము అవసరము. భారతప్రభుత్వ నిర్ణయమైనా ఖరి ఇదివర కేమైనప్పటికీ జాతీయపక్షము లన్నియు కలిసి ఆందోళన చేసినట్లయితే ప్రభుత్వము కాదనలేదు. ఈ పనికి క్షణమైనా వ్యవధి లేదు. ఆయా జిల్లాలలో ఉన్న మా పక్ష దళములు గాంధిజీ విడుదలకోసము సమష్టిగా గాంధీజీ విడుదల కోరటకు కాంగ్రెస్, లీగునాయకులతో సంప్రదించెదరు. వారందరి సహకారము మాకు లభిస్తుందని ఆశిస్తున్నాము.

'నా అభిప్రాయాన్ని ప్రభుత్వానికి పంపాను'

డా॥ రాయ్ ప్రకటన

కరాచీ, మే 4:

ఆరోగ్య పరిశీలనకమిటీ కార్యకలాపం విషయమై డాక్టర్ బి. సి. రాయ్ గారు ప్రస్తుతం ఇక్కడవున్నారు. "ప్రస్తుత ప్రమాదస్థితినుంచి గాంధిజీ బయటపడగలరా?" అనే అంశాన్ని గురించి తానేదో ప్రకటనచేసినట్లు ఒక వార్త వెలువడిందనీ, ఆ వార్త నిరాధారమైనదనీ డాక్టర్ రాయ్ గారు తెలియజేస్తున్నారు: "నా పేరుతో ఒక ప్రకటన వెలువడింది. నేను ఇట్లాంటి ప్రకటన దేన్నీ చేయలేదు. గాంధిజీ ఆరోగ్యం విషయమైనా అభిప్రాయాన్ని ప్రభుత్వానికి అందజేశానని మాత్రం చెప్పగలుగుతున్నాను. అవసరమైన కార్యకలాపాన్ని సాగించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. దురూహలకు అవకాశం ఇచ్చే ప్రకటనలను వేటినీ వేయకూడదని నేను కోరుతున్నాను."

పూనాకు కనూ గాంధి ఆగమనం

పూనా, మే 4:

గాంధిజీ సుపుత్రుడు కనూగాంధి, శాంతికుమార్ మొరార్జీ ఇద్దరు ఈ ఉదయం ఇక్కడికివచ్చారు. ఆగాఖాన్ మందిరంలో గాంధిజీ శవ్వ వుండడానికి ప్రభుత్వం వారు కనూగాంధికి అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఈ మధ్యాహ్నం వీరు ఆగాఖాన్ మందిరానికి వెళ్లితారట.

"విడుదల చేయడమే ప్రభుత్వానికి శరణ్యం"

మద్రాసు, మే 4:

దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడు డాక్టర్ అరండేల్ గారిట్లు ప్రకటన చేస్తున్నారు. "గాంధిజీ విడుదల విషయమై నేను ఇప్పటివరకూ ప్రతికూలంగా వుంటూ వచ్చాను. కాని, ప్రస్తుత పరిస్థితిలో గాంధిజీ బేషరతుగ విడుదల చేయక ప్రభుత్వానికి గత్యంతరం లేదని నా అభిప్రాయం."

గుంటూరు మహిళల విజ్ఞప్తి

గుంటూరు, మే 2:

గాంధీజీ ఆరోగ్యం సరిగా లేదని బొంబాయిప్రభుత్వ ప్రకటనవల్ల తెలిసింది. అనారోగ్యపరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నను విడిచిపెట్టకపోవడం, నిర్బంధంలోనే ఉంచడం చాల గర్హ్యం. వెంటనే గాంధీజీని బేషరతుగా విడుదల చేయాలని గుంటూరు జిల్లా మహిళా సంఘమువారు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి. (ఒ వి.)

దుకాణాలు మూసివేశారు

అహమ్మదాబాదు, మే 5:

మహాత్ముడు శ్రీఘ్రమే పునరారోగ్యాన్ని పొందుగాక అని ప్రార్థనలు చేయడానికి గాను, స్థానిక గుడ్డల వ్యాపారస్థులు తమ దుకాణాలన్నిటినీ మూసివేశారు.

దేశంలోని విభిన్న రాజకీయ పక్షాల వారు ఐక్యకంఠంతో మహాత్ముని తక్షణమే విడుదల చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరడం అవసరమని జిల్లా కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. అనేక స్థానిక సంస్థలు గాంధిజీని విడుదల చేయవలసిందని కోరుతునైస్రాయికి తంతివార్తలు పంపినవి. నేత పారిశ్రామిక సంఘంవారు గాంధిజీ పునరారోగ్యానికై తమతమ మిల్లులలోనే కార్మికులు ప్రార్థనలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

చిట్టగాంగ్ బర్మా సరిహద్దు నశత్రుసేన

కొన్ని శత్రు రక్షణ స్థానాల నాశనం

సిమ్లా, మే 3: చిటగాంగ్ - బర్మా సరిహద్దుల్లోకి చిన్న శత్రుసేన రావటం, ఇంఫాల్ మైదానంపై శత్రువు ఏ ఘడియైనా రావచ్చునని తెలియటం, పాలెల్ గ్రామంలో శత్రుసేనల ప్రవేశవార్త, అరఖాన్ రంగంలో మన సరిహద్దులకు 16 మైళ్లదూరాన వున్న వాలెట్వా గ్రామాన్ని అవసరార్థం మిత్రసేనలు వదలిపెట్టడం, సిల్చార్ రస్తాన మిత్రసేన కొండనెక్కటం, కొహిమాప్రాంతంలో తీవ్రమైన పోరాటం చెలరేగటం, మొగాంగ్ రంగంలో మిత్రుల మందగమనం — ఇవీ ఇవాళటి యుద్ధవిశేషాలు.



చిటగాంగ్ ముఖంగా

14 వ సేన శిబిరంనుంచి ఆ. ప్రె. యుద్ధ విలేఖరి మంశేకర్ 28 వ తేదీన వ్రాసిన ఈ క్రింది వార్త ఆలస్యంగా చేరింది:—

అరఖాను శ్రేణులనుంచి ఒక చిన్న శత్రుసేన బయలుదేరి, కలడాన్ నదికి ఎగువగ తోసుకు వస్తోంది. క్రిందటి వారమే కలడాన్ నది ఒడ్డునవున్న పలేట్వా గ్రామాన్ని ఈ సేనే ఆక్రమించుకుంది. చిటగాంగ్-బర్మా సరిహద్దుకు ఈ గ్రామం పశ్చిమాన్ మైళ్లలో వుంది. ఇక్కడే మన పశ్చిమాఫ్రికా సేనలు రెండు మాసాలుగ శత్రురహదారి విచ్ఛేద సంరంభంలో మునిగిపోయినయి. కలడాన్‌ను పట్టుకోవటమేగాక, క్యాక్టావరకు చేరినయి. ఇది మాయూ శ్రేణులకు తూర్పున బుథిడాంగ్‌కు 30 మైళ్లలోనూ అక్యాబ్‌కు 50 మైళ్లలోనూ వుంది.

ఇంఫాల్‌పై శత్రుసన్నాహం

ఏప్రిలునుంచైనా సరే ఇంఫాల్ మైదానంపైకి శత్రువు ఏగంటకాగంటే రావచ్చునని మన కావలిసేనలు ఆయత్తమై వున్నయి. అనేక దిశలనుంచి ఒకేసారి వచ్చినా రావచ్చు.

కొహిమారంగంలో తీవ్రమైన పోరాటం జరుగుతోంది. ఉత్తర బర్మాలో తీవ్రతరమైన శత్రు ప్రతిఘటన నెదుర్కొంటున్నాం. ఇప్పుడు ఫిరంగిబారు కొండపైకి శత్రువు దండెత్తి వచ్చాడు. కొహిమా జలాధారవసతి ఇక్కడేవుంది. మొదట దీన్ని తెగగొట్టేశాడు. కొన్నాళ్లు చేతిలో పెట్టుకు కూర్చున్నాడు. దీనిపైకి మళ్లీ వచ్చాడంటే ఈ మధ్య మనవాళ్లు మళ్లీ దీన్ని చేజిక్కించుకొన్నారని వేరే చెప్పనవసరంలేదు.

అరఖాన్ రంగంలో శత్రువు మళ్లీ విజృంభిస్తాడు. అందుకోసమే అవసరార్థం పాలెట్వా గ్రామంనుంచి మనం తగ్గి వచ్చాం. ఇండియాపాలి మేరలకిది 16 మైళ్లలోనే వుంది. బుథిడాంగ్‌కు సుమారు 30-40 మైళ్ళు. బుథిడాంగ్ మాండ్లా రస్తాపైనే వుంది. ఇక్కడ నుంచి మన సేనలు కొన్ని బుథిడాంగ్ వైపుకు నడుస్తున్నయి. శత్రు సేనల పక్కవాటుగ దెబ్బ తీస్తున్నయి అని ఆగ్నేయ ఆసియా కమాండులోని ఆ. ప్రె. యుద్ధ విలేఖరి శాంజాకెట్ వ్రాస్తున్నాడు.

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఈ విధంగా చెబుతోంది. ఉత్తర బర్మాలో శత్రుబలస్థావరాలు నాశనమైనయి. అపారమైన నష్టం కలిగించాం. వరాంగ్ దక్షిణంగానూ, పశ్చిమంగానూ సైనాసేనలు పురోగమిస్తూనే వున్నయి. మాలినది ప్రాంతాల మిట్కినా రంగంలో శత్రు సేనలతో మన సేనలు తలపడుతున్నయి.

కొహిమా వుత్తరాన శత్రు తిరుగుదాడులను తట్టుకొని సమాధానం చెబుతున్నాం. కొద్ది రోజులక్రిత శత్రువుకు విపరీత నష్టాలు కలిగించేశాం. కొహిమా దక్షిణాన హవాతావరణం అనకూలంగా లేనందున సంరంభం సాగలేదు. ఇంఫాల్ వుత్తరాన, ఈశాన్యాన మనం పురోగమిస్తున్నాం. బిషన్‌పూరు పరిసరాల్లో 250 మంది శత్రువులు నిహతులయ్యారు పాపెలె రంగంలో గస్తీ సేనలు పోరాడుతున్నయి.

అరఖాన్, కలాడాన్ రంగాల్లో మన వ్యూహం పునర్నిర్మాణ సంరంభంలో శత్రువు జోక్యం లేకుండానే పలేట్వాను వదిలేశాం, ఇక్కడికి వుత్తరంగా పంజాబీ సేన వెళ్లింది. బుథిడాంగ్ దీవుల శత్రువుకు నష్టం కలిగించాం. అరఖాన్ రంగాల్లో ఇతరప్రాంతాల్లో గస్తీనర్వయిలు, పికెటుల మామూలుగానే వున్నయి.

14 వ సేనతో వున్న పరిశీలకుడు ఇట్లా వ్రాస్తున్నాడు: సిల్చార్ రస్తాపై శత్రు తీగెలను అంత ప్రతిఘటన లేకుండానే మన సేనలు తీసివేసినయి. టాంకులతో సహితంగా ఈ ప్రాంతాల కొండలెక్కినయి. లక్ష్యాన్ని సాధించినయి. 25 శత్రుసైనికులను యమసదనాని కంపినయి. గత మూడురోజుల్లో 75 శత్రుసైనికులు మరణించారు. ఇద్దరు ఖైదీలుగా పట్టుపడ్డారు.

రుమేనియాలో సోవియట్ విజృంభణ

లండను, మే 3.

పెరెత్ నదికి మధ్యభాగాన రెండు పైపులాగ నున్న రష్యనులు అనుకున్నట్లే దెబ్బతీసినారని నేటి జర్మనీ అధికార ప్రకటన తెలియజేస్తున్నది. రంగం బహు సంపదితం అనీ, బోడెల్ వైపుకు తన కూడా సోవియటు దళములు దెబ్బతీసినవని జర్మనులు ప్రకటించారు. వివిధ రంగములలో శత్రుస్థావరములపై సోవియటు విమానాలు దాడులు జరుపుతున్నవి.

జర్మనుల ఆశ్చర్యం

12 రోజులుగా రష్యారంగంలో నిస్తబ్ధత వుంటూవుండేసరికి ఎక్కడ ఈసారి రష్యనులు దెబ్బతీస్తారోగదా అని జర్మన్ సేనాని లందరు ఆశ్చర్యసంభ్రమాలతోనైవున్నారు. నీగామీదుగా రష్యనులు బాల్టిక్ రాజ్యాలలోకి రాగలరు. మిన్స్క్, వార్సా నగరాలమీదుగా రష్యనులు పురోగమించగలరు. లేకపోతే హంగరీమీద అడకత్తెర వ్యూహంపన్ని కార్పేతియన్ కనుమలద్వారా రుమేనియాగుండా సోవియట్ బలములు కదిలిరావచ్చును. ఇంతకు రష్యనులు ఎటువచ్చేదీ ఇంతవరకు శత్రువు ఊహింపజాలకున్నాడు.

చైనాకు బ్రిటిషు సహాయం

లండను, మే 1:

బ్రిటిషుప్రభుత్వం చైనాకు 50 కోటుల పౌనులవరకు ఋణము యిచ్చుటకు ఒప్పందం చేసుకొన్నదని యీదినం కామన్స్ సభలో విదేశాంగమంత్రి ఈడెనుగారు తెలిపారు.

ఆరువు కవులు పద్ధతిమీద యుద్ధసామగ్రినికూడా బ్రిటను చైనాకు సప్లయిచేయునని వారు చెప్పారు.

అమెరికాకూడా చైనా యిట్టిఋణమునే యిచ్చునాయనే ప్రశ్నకు బదులు చెలుపుతూ ఈడెన్గారు కాదనిరి. మా ఋణానికంటె అమెరికా ఋణమొత్తము పెద్దదని వారు తెలిపిరి.

కలకత్తా మేయరు ఆదుర్దా

కలకత్తా, మే 3:

గాంధీజీ ఆరోగ్యాన్ని గురించి ఆదుర్దా పడుతూ ఆయన ఆరోగ్యం త్వరలో కోలుకొనుటకుగాను ప్రార్థిస్తూ కలకత్తా పౌరుల తరఫున మేయర్ ఆనంద్‌లాల్ పోద్దార్ గాంధీజీకి నేడు తంతినిచ్చిరి.

నైస్రాయికి తంతి

బొంబాయి, మే 4:

గాంధీజీని విడుదల చేయవలసిందని భారత పారిశ్రామిక మండలి నేడు నైస్రాయికి తంతిని పంపింది.

పాలెల్‌లో శత్రుసేనల ప్రవేశం

ఇంఫాల్ మైదానం దక్షిణపు అంచున వున్న పాలెల్ ప్రాంతాలకు 30 వ తేదీ రాత్రి శత్రువు వచ్చాడు. అక్కడికి పది మైళ్లల్లోవున్న చాండెల్ గ్రామానికి నిప్పుముట్టించాడు. పాలెల్ గ్రామంలోకి వచ్చేశాడు మన రక్షణసేనల భగ్నంచేసి ముందుకు రాజాచాడు కూడా. పాలెల్ పట్టుకున్నామని జపాను రేడియో చెప్పిన మాట సార్థకం చెయ్యాలని కాబోలు! వాళ్లని నంపేస్తున్నామని తాజా వార్త వచ్చింది.

మోగాంగ్ లోయలో

ఆ. ప్రె. యుద్ధ విలేఖరి గోపాలన్ ఇట్లా వ్రాస్తున్నాడు. ఇంకాంగటాంగ్ రంగంలో శత్రు ప్రతిఘటన నంతం జెయ్యటానికి తీవ్రపోరాటం సాగుతోంది. మోగాంగ్ లోయలో క్రమపురోగమనం సాగించటానికి మన సేనలన్నీ కృషి చేస్తున్నయి. మోగాంగ్ లోయలో పెద్దదస్తావుంది. అది ఒకచోట మలుపు తిరుగుతుంది. మొగాంగ్ ఉపనదులు మూడు అక్కడే సంగమమవుతయి. ఇంకాంగటాంగ్ కివి సహజరక్షణల్లావున్నయి ఇంకాంగటాంగ్ శత్రుహస్తాల్లోనే వుంది. ఈ నదులు మనకు కంటకమైనయి. వానికి రక్షణ అయినయి. అక్కడ కూర్చొని వాడు ఫిరంగులు కాలుస్తున్నాడు.

మోగాంగ్ నది తూర్పున శత్రుసేన ఒక దానితో తలపడుతున్నాం. వారా గ్రామానికి ఒక మైలులోకి వచ్చాం. ఇంకంగాటంగ్ ఇక్కడికి-రెండుమైళ్ళే. ఆక్రమించుకొని పట్టుకున్నాం. పరాంగ్‌కు ఒక మైలుదూరంలో శత్రువుతో యుద్ధంచేస్తున్నాం. అక్కడ, వరాంగ్ గ్రామాలు రెండూ ఎవరి చేతుల్లోవుంటే వాళ్లను కొండల్లోంచి ప్రతిఘటనలు ప్రక్క పోటు పొడవటానికి వలసపడును ఫోర్టుహెర్స్టులోయలో మాలీనదీ ప్రాంతాల రెండు గంటలు పెద్ద యుద్ధం జరిగింది. ఫలితం ఏమైందీ తెలియలేదు.

సర్ రాధాకృష్ణన్ చైనా ప్రయాణం

కలకత్తా, మే 4:

చైనా ప్రభుత్వ ఆహ్వానంపై సర్ రాధాకృష్ణనుగారు త్వరలో చైనా బయలుదేరుతున్నారు. ఇండియాకూ, చైనాకుగల తాత్విక సంబంధాల గురించీ, భారత వేదాంత తత్వమును గురించి వారు చైనాలో ఉపన్యాసాలిస్తారని తెలుస్తోంది. అ. ప్రె.

బ్రిటిష్ కార్మికపక్షంలో చీలికలా?

లండను, మే 4:

అసెరిస్ బెవాను పై డిసిప్లినరీ చర్య తీసుకోవడంగురించి బ్రిటిషు కార్మికపక్షం ఆలోచిస్తూవుంది. 'సమ్మె ఆందోళన చట్టం' మీద పార్లమెంటులో బెవాను బలపరచిన 15 మంది పార్లమెంటు కార్మిక సభ్యులు బెవానుపై శిక్షణచర్య తీసుకొన కార్మికపక్షం చేయు ప్రయత్నమును ప్రతిఘటింప నిశ్చయించుకొని యున్నారని తెలియుచున్నది. బెవానుపై ఎట్టి చర్యగాని గైకొనబడిన సందర్భంలో బ్రిటిషు కార్మికపక్షంలో చీలిక లేర్పడగలవనికూడా తెలియుచున్నది. బెవానుపై చర్యతీసుకోరాదని వాదించే ఈ 15 మంది పార్లమెంటుసభ్యులూ పార్లమెంటులో ఇండియా స్వాతంత్ర్యవాంఛను బలపరుస్తూవున్నవారు.

బ్రిటన్‌లో దేశరక్షణ నిబంధనల పరీక్ష

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మే 3:

యుద్ధసమయంలో పార్లమెంటుతో నిమిత్తం లేకుండా రెగ్యులేషనులు, ఆర్డరులు ఎన్నిపుట్టినవో, అవి ఏవిధంగా వర్తించినవో పరిశీలించేటందుకు కమిటీలు నియామకమైనవి. ఈ కమిటీలు ఆయా డిపార్టుమెంటులకు సంబంధించినవి. ప్రత్యేకంగా ఇవి వ్యవహారిస్తవి. వీటి విచారణ రహస్యంగా జరుగుతుంది.

పార్లమెంటుతో సంప్రదింపు లేకుండా ఈ దేశంలో పరిపాలకవర్గం 850 దేశరక్షణ రెగ్యులేషనులకు మించి ఆమోదించింది. ఈ వార్త భారతీయులకు కొంత ఆశ్చర్యం కలిగించవచ్చుననుకుంటాను.

ఈ రెగ్యులేషనులమూలాన వివిధ పరిపాలక శాఖలలో పని కడు సమర్థతతో, చక్కగా నిర్వహింపబడుతుంది సివిల్ సర్వీస్ ఉద్యోగుల అభిప్రాయం. యుద్ధానంతరం సైతం అనేక రెగ్యులేషనులు శాసనరూపేణా వుంటే బాగుండునని వీరి అభిమతం.

యుద్ధానంతరం ఈ దేశరక్షణ నిబంధనలన్నీ అదృశ్యం కావలెనని పార్లమెంటు సభ్యులు దృఢసంకల్పులైవున్నారు. అందుకనే ఇప్పుడే అవసరమైన నిబంధనలు శాసనప్రణాళికలో చేరిపోవలెనని ఉద్యోగుల ఆలోచన.

అమెరికాలో భారతీయులు

వాషింగటన, మే 3:

భారతీయులకు అమెరికను పౌరసత్వం హక్కు ఇచ్చేవిషయమై జరుగనున్న శాసనముల బలపరచుటకు అమెరికాలోని ఇండియాలీగు అధ్యక్షులు సర్దార్ జె. జె. సింగుగారి అధ్యక్షతను ఈ గురువారం జరుగుతుంది. సెనేటుసభ్యులు విలియం లాంగర్, ప్రతినిధుల సభాసభ్యులు, చట్టప్రతిపాదకులు ఇమాన్యుయల్ సిల్లర్, క్లెయిర్ బూత్‌ల్యూస్‌గార్లు ఉపన్యసిస్తారు.

భారతదేశంలో అమెరికనులపై ఎలాంటి అంక్షలేక, వారికి సర్వహక్కులు కలిగివుంటూ వుండగా భారతీయులపై అమెరికాలో ఆంక్ష ఎందుకువుండాలనీ, ఈ కొత్త ప్రతిపాదనలు శాసనములైన ఈ రెండు దేశాల మధ్యగల సంబంధాలు అభివృద్ధి చెందగలవని సింగ్‌గారు రాయిటర్ విలేఖరికిచ్చిన ప్రకటనలో తెలియజేసినారు.

హూచాంగ్ నగరద్వారాల్లో శత్రుసేనలు

చుంకింగ్, మే 3:

నుంగ్‌చాకు 50 మైళ్లల్లో వున్న హూచాంగ్ నగరద్వారాల్లోకి శత్రుసేనలు వచ్చిపడినవని చైనా యుద్ధప్రకటన తెలుపుతోంది. హూచాంగ్ ఇంకా చైనా సేనల చేతుల్లోనే వుంది. ఈ నగర పరిసరాల్లో ఘోరమైనపోరు సాగుతోంది.

చుంకింగ్, మే 4:

దక్షిణ హోనాన్ రాష్ట్రంలో పైసెంగ్-హాంకో రైల్వే వంతెనకి ఆవ్రమించే టంచుకు జపాన్ దళములు దుముకుతున్నవి. ఇక్కడి యుద్ధరంగంలో 80,000 మంది శత్రు సైనికులున్నారని చైనా అధికార ప్రకటన.

నోటీసు

తూర్పుగోదావరిజిల్లాబోర్డు యాజ

మాన్యులలో వున్న భోజనపత్రములకు కావలసిన వంటచెరుకు (1944-45 సం॥నకు) సప్లయి చేయుటకు 15-5-44 తేదీవరకు పిలుచేసిన టెండర్లు పిలువడమయినది. సదరు టెండరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికివలన జిల్లాబోర్డు ఆఫీసులోగాని లేక వారి క్యాంపులోగాని హాజరువున్న టెండరుదరఖాస్తు దారులయెదుట 16-5-44 తేదీన ఒంటి గంటకు విప్పబడును. టెండరు షెడ్యూలు ఫారములు కావలసినవారు రు. 1/- చెల్లించి జిల్లాబోర్డు ఆఫీసులో పుచ్చుకొనవచ్చును.

(Sd) B B SARVARAYADU,
President, Dt. Board (E. G.)
Cocanada.

కావలెను

హైదరాబాదు (సక్కర్)

నారాయణ్‌గూడలోని బాలికల ఉన్నత పాఠశాలకు దినవు తెలిపిన అర్హతలు గల టీచర్లు కావలెను. స్త్రీలయినచో మంచిది. విద్యాబోధన తెలుగులో నుండవలెను.

1. ఒక బి. ఎస్‌సి. బి. యిడి. (మాథమాటిక్సు)
2. ఒక బి. ఎస్‌సి. బి. యిడి. (ఫిజిక్సు, లేక కెమిస్ట్రీ)
3. ఒక యింటర్ ట్రైయిండు (1వ గ్రూపు)
4. ఇద్దరు సెకండరీగ్రేడు టీచర్లు.
5. ఒక డ్రాయింగుటీచరు.
6. ఒక డ్రిల్లుటీచరు, గవర్నమెంటు, బ్లూ బర్డు అర్హతై జేసన్సు అనుభవము కలిగి యుండవలెను.
7. ఒక కట్టు, సగిషీకుట్టుపని టీచరు.
8. ఒక కిండర్‌గార్టెన్ టీచరు.

శక్తిసామర్థ్యములు అనుభవము ను బట్టి జీతము యివ్వబడును. వయస్సు, ఆనుభవము, కావలసిన జీతము తెలియపరచుచు, యోగ్యతాపత్రముల నకళ్లతో 1944 మే 15వ తేదీలోగా దినవు అడ్రెసుకు చేరులాగున దరఖాస్తులు పంపుకొనుడు.

ఆనరరీ శెక్రటరీ,
గరల్సు హైస్కూల్, నారాయణ్‌గూడ,
హైదరాబాద్ (సక్కర్).

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన జబ్బుల్లవలన ఆకలి తగ్గుట, విచేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటి కన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును(Acid)కడుపులోఅపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేరును మెల్లగా కదిపి సరియైన స్థితిలో బెట్టి బాధ లేకుండా విచేచనములను కలిగించు మంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బానపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు నీవిగ్రహమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచి దుకాణములలోను కిమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. వుంచవాడవలసిన మాత్రలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణీ స్త్రీలకు తెలుపుచున్న ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరగిపోయి వికారములను కట్టించును. M-33.V

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టులకు బదులుగా వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన పరారాయి పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
యూనివర్సల్ డెపొజిట్రీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంట్లు కావలెను.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
19వ తేదీ మే 5 శుక్రవారం
తి॥ ద్వా ప 10-3 నక్ష రా 1-30 వర్జ్యం ఉ 8-23 మొ 10-8 కు.

శు॥ త్రయోదశి మే 6 శనివారం
తి॥ త్ర ప 11-39 చిత్త రా 3-29 వర్జ్యం ప 10-10 మొ 11-54.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
శుక్రవారము

బంగారు వ్యాపారం—విక్రయముల పన్ను

విక్రయముల పన్నును వెండి బంగారు లోహములకు గూడ వర్తింపజేయుచు మదరాసు ప్రభుత్వమువారు గావించిన ప్రకటన, ఈ రాష్ట్రమునందలి వర్తకులలోనూ, ప్రజలలోనూ గూడ అపూర్వ మగు సంచలనమును కలుగజేసినది. ఆ ప్రకటన వెలువడినది మొదలు గతఅయిదు దినములలోనూ, చెన్నపట్టణమునందు బంగారు వెండి వ్యాపారము నిలచిపోయినది. కొన్ని బంగారు దుకాణములు తెరచి యున్నను గూడ, విరివిగ క్రయవిక్రయములు జరపుట లేదు. చెన్నపట్టణపు బంగారు వెండి లోహపు బజారునందు, ఇట్టి ప్రతిష్టంభన అపూర్వమనుటయందే విధమగు అత్యుక్తియు లేదు.

మదరాసు ప్రభుత్వమువారి విషయమున, తమ వైఖరిని సమర్థించుకొనుచు నొకప్రకటన గావించిరి. వెండి, బంగారులు, చలామణీ వంటివనియు, అందుచే వానిపై పన్ను విధించుట అశాస్త్రీయమనియు వర్తకులు దెలిపిన ఆక్షేపణను ప్రభుత్వము వారి ప్రకటనయందంగీకరింపలేకపోయినారు. బంగారు వ్యాపారము తారుమారైపోవుననియు, ప్రజలుగూడ చాల నష్టములకు గురియగుదురనియు వర్తకులు దెలిపిన రెండవ యాక్షేపణనుగూడ అధికారులు అటులనే త్రోసివేసిరి. కాని ప్రభుత్వము వారి సందర్భమున తమ వైఖరిని సమర్థించుకొనుటకు దెలిపిన కారణములు ఎవరికిగాని నచ్చునని తలంపము. ప్రస్తుత విధానేశమున బంగారు ప్రమాణము అమలులో లేదు. అందుచే, నీ లోహముల క్రయవిక్రయములపై పన్ను నాణెముల చలామణిపై పన్నుగాదనువాదము, కేవలము, తార్కికదృష్టిలో, నిజముగా వచ్చును.

కాని ఈ దేశమునందలి ప్రజలు చిరకాలముగ బంగారు వెండి లోహముల చలామణితో సమాన మముగ పరిగణించుచుండిరను విషయమును అధికారులైనను కాదనజాలరు. నేటికిని ఈ దేశమున తగినన్ని బ్యాంకులు లేవు. గృహమందు ధనములను బ్యాంకులలో దాచుకొను అలవాటు ప్రజలలో వ్యాపింపలేదు. అందుచే, ధనికులును పేదలును గూడ, తాము మిగుల్చుకొనగల్గిన కొలదియో గొప్పయో సొమ్మును, సకలవిధము లగు ప్రమాణములకును గురియగు కాగితపు నోట్లలో దాచుకొనుటకు బదులు, బంగారు వెండి లోహముల రూపమునందే నిలువ జేసుకొనుచున్నారు. అనుచే, అసంఖ్యాకులగు నిర్ధనప్రజలకు సంబంధించి నంతవరకు—ఆచరణయందు నీ లోహములు చలామణివంటివే నని అంగీకరించక తప్పదు. వీనిపై పన్ను విధించుట, ప్రజలు చలామణిగ నుపయోగించు వస్తువులపై సుంకము విధించుటయే యగును విషయమును ప్రభుత్వమువారు రంత సులభముగ త్రోసివేయుటకు వీలు లేదు.

ఈ పన్నువలన, వాణిజ్యము చాలవరకు ఇరుగు పొరుగు సంస్థానములకును, రాష్ట్రములకును తరలిపోవు నను వాదమును గూడ నిరాధారమైనది గాదు. ప్రస్తుతము ఈ రాష్ట్రమునందప్ప ఇరుగుపొరుగు ప్రాంతములలో వెండి, బంగారులపై నిట్టి పన్ను లేదు. ఇచటగూడ రిజర్వు బ్యాంకువారు విక్రయించినప్పుడు దానిపై సుంకముండదు. రిజర్వుబ్యాంకువారు పెద్ద మొత్తములలో మాత్రమే లోహమును విక్రయించుచుందురు. అందుచే పెద్ద టోకు వర్తకులుమాత్రమే బ్యాంకునుండి సరాసరి కొనగల్గుదురు. టోకువ్యాపారమే యొనర్చుచున్న వర్తకులును, చిల్లర వర్తకులును, ఈ పెద్ద వర్తకులనుండి కొనునపుడు విక్రయపు పన్ను చెల్లింపవలసివచ్చును. తుద కొనరకు ప్రజలకు చేరుసరికి మరి మూడు నాల్గు సారులైనను చేతుల మారవలసి యుండును. అనగా తుదకు దానిని కొను వ్యక్తి బంగారు తులం 1-కి రు 3 లకు పైన నుండును. అట్టివో ప్రజలు, ఇంత హెచ్చు వెల నొసగి తమవద్ద కొనుట కంటె, టోకు వ్యాపారస్థులవద్దకే మరలిపోయెదరనియు, తమ వ్యాపార వృత్తులు పోవుననియు చిన్నవర్తకులు భయపడుటయందు చాశ్చర్యము లేదు. సమీపప్రాంతములలో నివసించు ప్రజలును, చిన్నవర్తకులుగూడ ఈ రాష్ట్రమున బంగారు కొని విక్రయపు పన్ను చెల్లించుట కంటె, కొంత ప్రయాణపు ఖర్చులనైన భరించి, సరిహద్దులు వెలుపలకు జని తమకు కానవలసిన వెండిబంగారు సరకులు కొని తెచ్చుకొనుటయే లాభకరముగ భావింపవచ్చును. ప్రభుత్వమువా రెంతవాదించినను ఇట్టిఫలితముల నివారింపజాలరు.

ఏ కారణముచే గాని నగదు కావలసి తమవద్ద నున్న వెండి బంగారు లోహములు విక్రయించుకొనదలచిన ప్రజలకు గూడ ఇది చాల నష్టకరము. ప్రజలనుండి ఈ లోహములు కొను వర్తకులు తాము చెల్లింపవలసిన విక్రయపు పన్నును, సరకును అమ్ముకొనుటకు వచ్చిన వ్యక్తి నుండియే రాబట్టుటకు ప్రయత్నించుదురు. దీనివలితముగ, అవ్యక్తికి వచ్చు వెల నూటికి అధమము 2-4 లు నరకైన తగ్గిపోవును. రాష్ట్రమునందున్న వెండి, బంగారులపిలువ ఒక్కకలము పోటుతో నివిధముగ తగ్గించి వేయబడును. రాష్ట్రీయ సంపదయొక్క విలువ నిలుల తగ్గించుటకంటె ప్రమాదకరమగు చర్య యుండదు. అందుచేతనే, మిగత వస్తువులపై విక్రయపు పన్ను విధించిన కాంగ్రెసు మంత్రివర్గము, వెండి, బంగారుల మాత్ర మీపన్నునుండి మినహాయించినది. ప్రభుత్వమువారి విషయములు గమనించి తమ నిర్ణయ ముచితమైన దని సంతోషించుకొనుటుచితము.

కలకత్తాలో ప్లేగు లేదు

కలకత్తా, మే 3:

ప్లేగ్ అని అనుమానింపబడిన 5 కేసులు వైద్యనిపుణులచే పరీక్షింపబడి అవి ప్లేగ్ కేసులుకావని తీర్మానింపబడినవి. నేడు కలకత్తా కార్పొరేషనులో మీటింగ్ ప్రకటించును.

పంజాబు ప్రధాని

ముస్లిలీగు కార్యసంఘం సంజాయిషీ అడిగింది

లాహోర్, మే 3:

పంజాబు ప్రధాని మలిక్ ఖిజార్ హాయత్ ఖాన్‌గారు ముస్లిలీగు అధ్యక్షుడు జిన్నాగారికి పిబ్రవరి 21వ తేదీన చేసిన ప్రకటనను పురస్కరించుకొని ఆ ప్రకటన ముస్లింలీగు ప్రాముఖ్యతకు వ్యతిరేకముగా ఉన్నదనీ, అందువల్ల అతనిమీద శిక్షణచర్య జరపవచ్చునని కాంగ్రెస్ కొన్ని యంశములపై సంజాయిషీ నివ్వవలయునని కోరుచూ ముస్లింలీగు కార్యసంఘ సమావేశకర్తయైన నవాబ్ జాదాలికాయత్ అలిఖాన్‌గారు పంజాబు ప్రధానికి ఉత్తరము వ్రాసిరి. ముస్లింలీగు, ఆదర్శము ముస్లింలను ప్రత్యేక జాతిగా నిర్మించుటయిలేనప్పుడు పంజాబు ప్రధాని చేసిన ప్రకటన ఆదర్శమునకు అనుకూలముగా ఉన్నట్లు వ్యక్తపరుచుట లేదని ఈలేఖలో వ్రాయబడెను. పంజాబ్ మంత్రివర్గ వ్యవహారములలోను, రాష్ట్ర వ్యవహారములలోను జోక్యము కలుగజేసుకొనుటకు ముస్లింలీగుకు అధికారమున్నట్లు ఆయన ఒప్పుకొనుట లేదని కూడా వ్యక్తమైనదని. పంజాబు ప్రధానికి ముస్లింలీగుపైనకంటే యూనియనిస్టు పక్షంమీదనే భక్తి ప్రపత్తులున్నట్లు వ్యక్తమైనదనిరి. ఇలా రెండాపుల మూసగా ఉంచుట ముస్లింలీగు నిబంధనలు పొప్పుకోవు కాబట్టి పంజాబు ప్రధాని ఏదైనా సంజాయిషీ చెప్పవలసి యుంటే అది వ్రాతపూర్వకంగా ఈ నెల 12వ తేదీకల్లా యివ్వాలనిరి. వ్యక్తిగతంగా ఏదైనా చెప్పదలచుకుంటే, ఈ 13వ తేదీ ఉదయం 11 గంటలకు ఢిల్లీలో ముస్లిలీగుకార్యాలయమునకు రావలెననిరి.

అ. ప్రె.

పాకిస్థానును ప్రతిఘటింపుడు

బెజవాడలో కపర్ది ఉద్బోధ

బెజవాడ, మే 3:

"జిన్నాగారి పాకిస్థాను నినాదము అర్థరహితమైనది. బాంబర్లు, టాంకులు మున్నగు నవీన ఆయుధ సామగ్రి సహాయముతో జిన్నాగారు పాకిస్థానును సాధింపజాలడు." అని నిన్నసాయంత్రము యిచ్చట జరిగిన మహాసభలో నపన్యసించుచు, అ. భా హిందూమహాసభ కార్యదర్శి బి. జి. కపర్దిగారు ప్రకటించిరి. సి. వి. రెడ్డిగారు అధ్యక్షతవహించిరి. కపర్దిగారి రచనను యిట్లు దెప్పిరి.

"పాకిస్థానును అనుగ్రహించి దానిని తమ సేనాబలముతో రక్షింపవలెనని జిన్నాగారు బ్రిటిషు ప్రభుత్వమును యాచించుచున్నాడు. ఇది కోర్కెకాదు. కేవలము యాచన. హిందూస్థానమునకు స్వాతంత్ర్యం లభించినగాని అల్పసంఖ్యాక వర్గముగా నున్న మహమ్మదీయులకేమియు లభింపదు. పాకిస్థాను ఆవిర్భవింపదని పేరుగా చెప్పనవసరములేదు. మైనారిటీని మెజారిటీగా మార్చజిన్నాగారు వాంఛించుచున్నారు. మెజారిటీ సంఘమును బానిసలుగా చేయగోరుచున్నాడు. కనుక తమ రక్తనాళములలో రక్తము ప్రవహించుచుండునంత వరకు హిందువులందరు పాకిస్థానును ప్రతిఘటింపవలెనని కోరుచున్నాను."

మైలవరం కుమారరాజాగారు త్రికపర్దిగారికి టీపార్టీ గావించిరి. అ. ప్రె.

వస్త్ర కంట్రోలు నియమం

కమిషనరు ప్రకటన

బొంబాయి, మే 3:

సెక్రటరీయిలు కమిషనరుగారు దేశంలోనున్న మిల్లులన్నింటికి నూలు, వస్త్రముల కంట్రోలు ఉత్తరువు సవరణలనూర్చి ప్రకటన గావించిరి. సవరణ ప్రకారం ఉత్పత్తిదారులు లేమతో 1940-41-42 మూడు సంవత్సరాలు ఖాతావున్న వ్యాపారస్థులకు ఆ మూడేండ్ల దామాషాప్రమాణం చూసి సరకు సప్లయి చేయాలికాని యితరులకు సప్లయి చేయరాదని, విధించబడెను. ఏప్రిలు 30 తేదీలోగా దీన్ని అమలుచేసిన ఖాతాదారులకు సరకు అతీతికి ముందే పార్సెలుకట్టిపుంటే యివ్వనవచ్చును. జూను 30 తేదీలోగా ఎగుమతికై పనులలో స్థలం ఏర్పాటుచేసుకొన్న జైళ్లకు పంపిన వారికిగూడ సరకు యివ్వవచ్చును. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం, డిఫెన్సు సర్వీసులకు విక్రయించుటకు ఈ నిర్బంధం లేదులేదు.

మిల్లులు తమ నిబ్బందికిని, యితరులకును కొన్నదూదిపనికు మిల్లు ధరలకే అమ్మవచ్చును. లేదా తమ స్వంత చిల్లర గుడాల ద్వారా విక్రయించవచ్చును. ఆ గుడాలలో 1944 ఏప్రిలు 30 కి పూర్వం వుండియుండాలి. ఇర్మసంస్థలకు మిల్లులు సరాసరి అమ్ముటకు ఆటంకములేదు.

యుద్ధానంతర భారత పారిశ్రామికాభివృద్ధి

భారతీయుల ప్రమేయమై యుండవలెను

బొంబాయి, మే 3:

బాల్ చంద్రు హీరాచందుగారు ఈ క్రిందిప్రకటన గావించు చున్నారు:—

పెట్టుబళ్లవిషయమై ఇండియా ప్రభుత్వమువారు గావించిన కట్టడపటి ప్రకటన అంతకుపూర్వము దానికంటె ఉదారమైనదిగా నున్నది. ఇండియా ప్రభుత్వమునకు విదేశోదయమైనందుకు సంతసించుచున్నాను. ఎప్పుడుబట్టిన నప్పుడు ఉపయోగించుకొన పీలున పెట్టుబడి ధనము కల శాస్త్రోపేతమన్లు యిదివరకే యున్నయెడల భారత పారిశ్రామికాభివృద్ధికి దోహదము కలుగునను విషయము అంగీకరింపబడుచున్నది.

ఇప్పుడొక ప్రధానసమస్య ఉదయించుచున్నది. భారతదేశ పరిస్థితులను అవకాశముగా గైకొని విదేశీయ కంపెనీల స్కీములు ప్రారంభింపకుండ చేయునదేమియు ఈ ప్రకటనలలోలేదు. యుద్ధానంతర భారతి పారిశ్రామికాభివృద్ధి కేవలము భారతీయుల ప్రమేయమైయుండవలెను. ఈ దేశములో ప్రారంభించు ప్రతిస్కీము సంపూర్ణముగా భారతీయుల వశమున నుండవలెను. వానికి కావలసిన ధనమును భారతీయులు సంగవలెను. వాని పరిపాలన కంట్రోలు భారతీయులకింద నుండవలెను. ఇండియా ప్రభుత్వము ఈ విషయమును గమనించి యుద్ధపరిసమాప్తమైన తరువాత భారతదేశ సంపన్నతకు విదేశీయులు కొల్లగొట్టకుండ చూడవలెను.

మోటారుకార్లనిర్మాణము

మోటార్లను నిర్మించు భారతకంపెనీని ప్రారంభించుస్కీమున పెట్టుబడిగనం కంట్రోలు విషయమున ప్రభుత్వమువారు పెట్టిన షరతులకు పూర్తిగా అనుగుణముగా నున్నది. యుద్ధసమయము లో దానిని అమలుచేయుట అనుచితమని 1940-41 సం॥లో ఇండియాప్రభుత్వమువారు ప్రకటించిరి. అప్పుడు ఈ కంపెనీని ప్రారంభింపదలచినవారు నిశ్చితమగు స్కీములను తయారు చేసి, తమ ప్లానులను ప్రభుత్వమువారికి జెల్లడించి యుండిరి. యంత్రములను సప్లయిచేయువారితో రాయబారములుగూడ పూర్తియయ్యెను. పరిశ్రమను ప్రారంభించుటకు ప్రభుత్వాంగీకారమొక్కటే తరవాయిగా నుండెను. ఇట్టి పరిశ్రమల ప్రారంభమునకు ప్రభుత్వంవారు ప్రతికూలముగా లేనట్లు కనబడుచుండుటచేత మోటారుకార్ల నిర్మాణమునకై భారత కంపెనీని ప్రారంభించు స్కీము పునరుద్ధరించు విషయమున ప్రభుత్వమువారెట్టి వైఖరి నవలంబించుచూ చూడదగియున్నది. వంటకం రుచి తిన్నప్పుడే గదా తెలియగలదు. అ. ప్రె.

బొంబాయి ప్లేలుడు

బొంబయి, మే 3:

అగ్నిప్రమాదమువల్ల నష్టపడిన ప్రాంతములలో పడిపోయిన యింటిక్రింద కూరుకొనిపోయిన ఆస్తిని సైకిటీయు పనులు సాగుచున్నవి. కొన్ని ప్రభుత్వ గిడ్డంగుల లో మంచి స్థితిలో నున్న 25 వేల బస్తాల ఆహార ధాన్యములు దొరికినవి. పడిపోయిన ఇండ్ల క్రింద కూరుకొనిపోయిన అనేక వేల రూపాయల విలువగల బంగారు వెండినగలు గూడ నేడు దొరికినవి.

ప్రేలుళ్లు జరుగగానే ఫిర్యాదులు ప్రారంభించిన సహాయకేంద్రములు మూసివేయబడుచున్నవి. వానిలోని వారిని మునిసిపల్ సహాయకేంద్రములకు పంపివేయుచున్నారు.

ప్రభుత్వ ఖర్చుతో స్వస్థలములకు పంపివేయుటకు ప్రభుత్వమువారు గావించిన ఏర్పాట్లనుసరించి 620 కు లోపు ప్రజలు ఉపయోగించుకొనిరి. అ. ప్రె.

భారతవర్తక సంఘాధ్యక్షుని సూచనలు

బొంబాయి, మే 3:

భారతవర్తక సంఘాధ్యక్షుడగు ప్రాణలాల్ నాన్‌జీగారు నేటి మధ్యాహ్నము తత్సభలో నుపన్యసించుచు యిట్లనెనిరి:

ఇటీవల నగరములో జరిగిన ప్రేలుళ్ళు, అగ్నిప్రమాదములవల్ల నష్టపడినవారికి పరిహారమందంగి, పునరుద్ధరించు బాధ్యతను ప్రభుత్వమువారు వహింపవలెను. ఇట్లు చేయ ప్రభుత్వమువారు నిశ్చయించిన యెడల అందరు కావలసినద్రవ్యమును సేకరించుట కష్టముకాదు. ప్రభుత్వ ఋణము ద్వారా ఈ ద్రవ్యమును సేకరింపవచ్చును. బొంబాయినగరము మిత్రప్రభుత్వము యొక్క కార్యములకు ప్రధానకేంద్రమగుటచే ఇండియా ప్రభుత్వమువారు ఈ ఖర్చును మిత్రప్రభుత్వములనుండి రాబట్టుట న్యాయము, సమంజసము గనుక.

నష్టపడినవారికి రాజప్రతినిధి, బొంబాయి గవర్నరుచేసిన సహాయమునకు నాన్‌జీగారు కృతజ్ఞత తెలిపిరి. (అ. ప్రె)

క్రిప్సు సూచనలే శరణ్యం

సి. ఆర్. హితబోధ

మద్రాసు, మే 4:

"క్రిప్సు ప్రతిపాదనలను ఇప్పటికైనా స్వీకరించడం దేశానికి శ్రేయస్కరం" అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు 'హిందుస్థాన్' పత్రికలో ఇలా వ్రాస్తున్నారు "1942 లో, యుద్ధపరిస్థితి భయంకరంగా వున్నందువల్ల పట్టిలకు వివేకోదయం కల్గి సర్ స్టాఫర్డ్ క్రిప్సును ఇండియాకు పంపించాడు. అప్పుడు పట్టిల్‌మాటను నమ్మి కాంగ్రెస్ అధికార స్వీకారం చేయకపోవడం విషాదకరం.

అప్పుడే ఆ ప్రతిపాదనల అంగీకారం జరిగివుంటే ఇండియా నేడు స్వాతంత్ర్య పథగామియై కీర్తిప్రదమైన మార్గంలో సంచరిస్తూ వుండేది. తిరిగి ఇప్పుడు అవకాశం వచ్చింది. ఈ తరుణాన్ని జారవిడువరాదు.

"అదృష్టవశాత్తూ, క్రిప్సు ప్రతిపాదనలు మొదట ఉపసంహరింపబడిన పన్నెండు పటిషనీ, దరిమిలా అది భాయంగా వున్నవని పునరుద్ఘాటించబడినది. ఇందువల్ల బ్రిటిషు ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా తెల్సింది. ఆ ప్రతిపాదనలను బ్రిటిషువారు కట్టుబడి వుంటారు. కనుక ఇక్కడ్నుంచి తిరిగి కర్మకాండ ప్రారంభింపవచ్చును.

"మనపు బ్రిటిషుప్రభుత్వం ఒక గొప్ప తప్పిదం చేసింది. క్రిప్సుసూచనలను బహిరంగంగా రాష్ట్రీయ శాసనసభలచే చర్చించనీయక కేవలం పార్టీనాయకులతో సంప్రదింపులు జరిపింది.

క్రిప్సు సూచనల విషయంలో ప్రస్తుతం జెయిల్లోవున్న నాయకుల అభిప్రాయములను బ్రిటిషుప్రభుత్వం, తెలుసుకోవచ్చును. యుద్ధపరిస్థితులూ మార్పు వచ్చింది గనుక, శాంతిస్థాపనకై ఏర్పాట్లు జరుగనున్నవి. గనుక ఇప్పుడు వాటివిషయమై తమ యభిప్రాయములేమిటో తెలుపవలసిందని కారాగారంలోని నాయకులవద్దకు వచ్చును. ఇంతేగాదు. శాసనసభల తిరిగి సమావేశపర్చి వాటి యభిప్రాయమునకూడా తెలుసుకొనవచ్చును. "శాసనసభలు రద్దుకాలేదు." రాష్ట్రీయ శాసనసభలు ఈ క్రిప్సు సూచనల నాలోచింపవలసిందని కోరబడవలయును. ఈ శాసనసభల పరిపత్తు క్రిప్సు సూచనలలో చేయుమార్పులను బ్రిటిషుప్రభుత్వం అంగీకరించక తప్పదు. హిందూ ముస్లిం సమస్యకూడా ఈ పరిషత్తే పరిష్కరించగలదు.

జాస్తి బసవప్పయ్య గారి విడుదల

తెనాలి, మే 2:

తంజావూరు జైలులో డిటెన్యూగా నున్న కాంగ్రెసు ప్రముఖులు శ్రీ జాస్తి బసవప్పయ్యగారు ఎట్టి పరతులు లేకుండా విడుదల గావబడి నేడు తెనాలికి వచ్చిరి. స్వ. వి

బొంబాయినాయకుల విడుదల

బొంబాయి, మే 3:

1942 ఆగస్టు 8 నుంచి నిర్బంధంలో ఉన్న ప్రాన్వపు కాంగ్రెసు మంత్రులగు ఎం. వై. నూకే, ఎల్. ఎం. పాటిల్ నేడు విడుదల చేయబడిరి.

కలకత్తా సెక్యూరిటీఖైదీల విడుదల

కలకత్తా, మే 3:

ఏప్రిలు 27వ తేదీ రాత్రిమధ్యలో 18 మంది బెంగాలు సెక్యూరిటీ ఖైదీలు విడుదల చేయబడినట్లు, ప్రస్తుత మంత్రివర్గము అధికారములోనికి వచ్చినప్పటినుంచీ ఇంతవరకు 128 మందిని సెక్యూరిటీ ఖైదీలను విడుదలచేసినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. అ. ప్రె.

సూరత్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు

సూరత్, మే 3:

కల్యాణ్‌జీ మెహతా అనే సూరత్ జిల్లా కాంగ్రెసు నాయకుడు నిర్బంధపరతు లేకుండా విడుదల చేయబడెను.

రాఫీ అహమ్మద్ కిద్వాయీ ఆరోగ్యము

లక్నో, మే 4:

రాఫీ అహమ్మద్ కిద్వాయీగారు బేరసీ దెరసాలలో చాల జబ్బుగా నున్నారని ప్రకటింపబడెను. ఇందు విషయమై విచారణచేయగా ఇదేవలనే దెరసాలల ఇన్‌స్పెక్టర్ జనరలు ఆ దెరసాలకు వచ్చి ననియు, ఆయనవల్ల నస్వస్థత కిద్వాయీగారికి చాల జబ్బుగా లేదనియు తెలియుచున్నది. అ. ప్రె.

విడుదల వెంటనే అరెస్టు

కాలికట్, మే 3:

మలబారియన్ జాబులోనుల్లో ముగ్గురు ఇరుగురిని మేజిస్ట్రేటు నేడు విడిచిపెట్టగా, అందులో నుద్యోగిని వెంటనే పోలీసులు తిరిగి నిబంధనలక్రింద అరెస్టు చేశారు.

డా॥ కె. ఎస్. కేసరిగారి దానం

తెలుగుపాఠశాలకు రూ 50,000

మదరాసు, మే 3:

డా॥ కె. ఎస. కేసరిగారు, కేసరి కుటీరం లిమిటెడు మేనేజింగు డైరక్టరు రూ 50,000 విలువగల ఆస్తిని రాయలేటలోని కేసరిపాఠశాలకు యిచ్చి, పాఠశాల నిర్వహించుటకు ఒక పరిపాలకసంఘమును నియమించిరి. సర్ అల్లాడి కృష్ణస్వామిగారు అధ్యక్షులు, డా॥ బి. సోమయ్య, ప్రొఫెసరు డి. ఎస్. శర్మ, పి. సత్యనారాయణ, వి. గోవిందరాజాచారి (కోశాధికారి), పురం ప్రకాశరావు, ఎం. శేషాచలపతిగారు (కార్యదర్శి), ఎస్. రామమూర్తిగారు సభ్యులు.

2వ తేదీన యీ సంఘంవారు సర్ అల్లాడిగారి అధ్యక్షతను సమావేశమై డా॥ కేసరిగారిని కొనియాడుచును కృతజ్ఞత తెలిపి, స్కూలు అభివృద్ధి చేయుటకును తీర్మానించిరి.

ఉద్యోగుల మార్పులు

జి. డబ్ల్యు. క్రీవ్‌ట్లీగారు మదరాసు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జూను 1 నుండి ఒకనెల సెలవు తీసుకొందురు. వారి స్థానే జె. బి. బ్రహ్మగారు పనిచేయుదురు.

ఎం. వి. నల్లూడిగారు మదరాసు కాఫీ కంట్రోలరుగ నియమింపబడిరి.

డి. రామచంద్రరెడ్డిగారు, కడపజిల్లా బోర్డు కార్యదర్శి గుంటూరు రేవనింస ఆఫీసరుగ నియమింపబడిరి.

కె. డబ్ల్యు. చక్రపాని మదరాసుగారు, ఎరువులు, ఇనుము స్పెషలు మార్కెటింగు ఆఫీసరుగను, ఎస్. ఎస్. వెంకట్రమణయ్యరుగారు, రాష్ట్రీయ మార్కెటింగు ఆఫీసరుగను నియమింపబడిరి.

మునిసిపలు సంఘాలు లోకలుబోర్డుల ప్రాసిడెంటుపదుడు నిబంధనల సవరణ యీ వారం గజెటులో ప్రకటించబడెను.

గుంటూరు-జిల్లాబోర్డు

గుంటూరు జిల్లాబోర్డు పునరుద్ధరణం సందర్భమున స్వరాజ్యపార్టీ కార్యదర్శియగు జి. వి. పున్నయ్యశాస్త్రిగారు నేడు అధ్యక్షులగు టి. ఆప్టిను గారిని దర్శించి విన్నవించిరి.

పంచాయతీలు

బెల్లారిజిల్లాలో కొల్లూరు, కృష్ణజిల్లాలో కడవకొల్లు పంచాయతీబోర్డుల అధ్యక్షులను ప్రభుత్వంవారు తొలగించిరి.

మలబారు జిల్లాకు ఇతరచోట్లనుండి నెలకు 15000 టన్నుల బియ్యం దిగుమతి చేయబడుచున్నవి. ఇంకను ఎక్కువ దిగుమతి చేయుటకు వీలులేదు గావున మునిసిపలు సరకారాలందు రేషను పరిణామం తగ్గించి గ్రామసీమలకు సప్లయి చేయు ప్రభుత్వం వారు నిశ్చయించిరి.

తంజావూరు జిల్లాలో వల్లంపరంబూరు నీటి సాను సౌకర్యాలకొరకు సస్యాభివృద్ధి కార్యక్రమం ప్రకారం ప్రభుత్వంవారు రూ 72,400 మంజూరు చేసిరి.

పి. రీడుగారు (రింపను కంపెనీ) మదరాసు పరిశ్రమల బోర్డు సభ్యులుగ ఎన్నుకొనబడిరి.

డి. రామచంద్రరెడ్డిగారు, కడపజిల్లా బోర్డు కార్యదర్శి గుంటూరు రేవనింస ఆఫీసరుగ నియమింపబడిరి.

కె. డబ్ల్యు. చక్రపాని మదరాసుగారు, ఎరువులు, ఇనుము స్పెషలు మార్కెటింగు ఆఫీసరుగను, ఎస్. ఎస్. వెంకట్రమణయ్యరుగారు, రాష్ట్రీయ మార్కెటింగు ఆఫీసరుగను నియమింపబడిరి.

మునిసిపలు సంఘాలు లోకలుబోర్డుల ప్రాసిడెంటుపదుడు నిబంధనల సవరణ యీ వారం గజెటులో ప్రకటించబడెను.

గుంటూరు-జిల్లాబోర్డు

గుంటూరు జిల్లాబోర్డు పునరుద్ధరణం సందర్భమున స్వరాజ్యపార్టీ కార్యదర్శియగు జి. వి. పున్నయ్యశాస్త్రిగారు నేడు అధ్యక్షులగు టి. ఆప్టిను గారిని దర్శించి విన్నవించిరి.

పంచాయతీలు

బెల్లారిజిల్లాలో కొల్లూరు, కృష్ణజిల్లాలో కడవకొల్లు పంచాయతీబోర్డుల అధ్యక్షులను ప్రభుత్వంవారు తొలగించిరి.

మలబారు జిల్లాకు ఇతరచోట్లనుండి నెలకు 15000 టన్నుల బియ్యం దిగుమతి చేయబడుచున్నవి. ఇంకను ఎక్కువ దిగుమతి చేయుటకు వీలులేదు గావున మునిసిపలు సరకారాలందు రేషను పరిణామం తగ్గించి గ్రామసీమలకు సప్లయి చేయు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

తంజావూరు జిల్లాలో వల్లంపరంబూరు నీటి సాను సౌకర్యాలకొరకు సస్యాభివ

క్రొత్త రేపరు



మీ ప్రియతమమైన సబ్బుకు

హమామ్ సబ్బునకు ఇప్పటివరకు మంచికోరికలతో ఉపయోగింపబడు ఆకుపచ్చ బంగారు రంగును స్పష్టపరచునట్టి రేపర్ కొనితెచ్చి మానబడినది. యుద్ధపరిస్థితులవల్ల ఇక నుండి తెల్లకాగితము రేపరును వాడుచున్నాము. కాని దాని నమూనాలో ఏమాత్రము మార్పులేదు.

ఈ మార్పునకు నిరీక్షించుడు.



హమామ్

మీ స్నానమునకు గొప్ప సబ్బు.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

తాతాపురం మరియు బొంబాయి.



"లెస్లియే"

పనిముట్ల శ్రేష్ఠతను వెల్లడించు శ్రేష్ఠమార్కు.

*

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగానుండును. కార్మికునకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేతనే కార్మికులు "లెస్లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్లియేలో వివిధరకములపనిముట్లు ఉన్నవి:-

వివిధరకముల సుత్తెలు, బరమా, చేతి దంపములు, తడిచేర దంపములు, గొడ్డళ్లు, పారలు, పటకారులు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు

సక్రమమైన తెంపరతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

జక్లపు, చెట్లు అంటే కో. (పంజాబ్) లిమిటెడ్.
గ్రాండ్ ట్రంకురోడ్, లాహోరు.
ప్రయిబుక్షిరిక్ రంగుల్లో, ఫిట్టు, లాలాము.

ఇపుడు దొరకును

చెవర్ లెట్ ట్రక్కులు

చెవ్రలెట్ ట్రక్కులు (జనరల్ మోటార్స్ యిండియా లిమిటెడ్ వారిచే నిర్మింపబడిన బాడీలతోను బాడీలు లేకుండగాను) ఇండియా గవర్నమెంటు వారితో ప్రత్యేకముగా జరిపారు చేసుకొనువారికి అవసరమైన పౌర ప్రయోజనములకు మిత నిర్మాణములో అమ్మబడును కొరకును.

అప్రూవు కాబడిన బొగ్గు గ్యాస్ ప్లాంటుతో నడుపుటకు సిద్ధపడినవారి విషయములో ప్రత్యేక ప్రాముఖ్య యొసగబడును.

మీకు కావలసినవారికొరకు మీ రాష్ట్రములోని ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్పోర్టు కంట్రోలరు వారికి వ్రాసి కొనుడ.



విడిభాగములుగూడ దొరకును

ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్పోర్టు కంట్రోలరుగారు అత్యవసరమని పరిగణించిన బండ్లను పునరుద్ధరించువారికి గవర్నమెంటువారు ప్రత్యేక కంట్రోలు చేసినట్లుగనుక, ఈ విషయములో మీ పేరుగానీ మరి ఎవరి మీ పేరుగానీ మరి ఎవరి జనరల్ మోటార్సు వారిలో కర్తవ్యమును గుర్తించి మీకు సలహా నివ్వగలరు.

జనరల్ మోటార్సు యిండియా లిమిటెడ్

చెవ్రలెట్ - పాంటియాక్ - ఓల్డ్స్ మొబైల్ - బ్యూక్ - కాడిలాక్ - వాక్సుహాల్ - మోరిస్ - బెడ్ఫోర్డు - యిమిటెడ్.

పాలకొల్లులో కాలేజీ శంకుస్థాపన

నర్సాపురం, మే 1:

శ్రీ కూ॥ప్రభుత్వ సాహిత్య పత్రికాధిపతి విశ్వదాత శ్రీ విక్రమదేవవర్మగారు నిన్న మధ్యాహ్నం 2 గంటలకు పాలకొల్లు విచ్చేసిరి.

జోడుసుర్రాల కోటిలో శ్రీ రాజుగారిని ఊరంతా మేళతాళాలతో ఊరేగించుచు నూతనముగా నిర్మింపబడిన మునిసిపల్ హైస్కూలు భవనమువద్దకు తీసుకొనివచ్చిరి.

ప్రత్యేకముగా నిర్మింపబడిన పెండాలునందు శ్రీ విక్రమదేవవర్మగారి అధ్యక్షతను సభ సాయంకాలం 6 గంటలకు ప్రారంభమయ్యెను. మునిసిపలు సంఘం, బట్టలవర్తకులు, తలగుడ్డల వర్తకులు, అపరాలవర్తకులు, నారికేళవర్తకులు, హిందీ ప్రేమీమండలివారు శ్రీ రాజుగారికి సన్మానపత్రములు సమర్పించిరి.

అనంతరము పాలకొల్లు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారు పశ్చిమగోదావరిజిల్లాలో కాలేజీలేని లోటు తీర్చుటకై పాలకొల్లులో కాలేజీ పెట్టుటకు సంకల్పించితిమనియు, ప్రతి జిల్లాలోను రెండు కళాశాలలు వున్నవనియు, ఈ జిల్లాలోమాత్రము అసలే కాలేజీలేదనియు, పశ్చిమగోదావరిజిల్లా వాసులు, తూర్పుగోదావరిజిల్లా రాజోలు, అమలాపురం తాలూకా వాస్తవ్యులు అందరూ కలసి పెత్తుల రూపాయలు విరాళాలు యిస్తే యీ పని నిర్విఘ్నంగా సాగుతుందనియు చెప్పుచూ మహారాజాగారిని కాలేజీభవనానికి శంకుస్థాపనచేయవలసినదిగా కోరిరి.

శ్రీ విక్రమదేవ వర్మగారు కళాశాలా భవనానికి శంకుస్థాపన చేసిరి. అనంతరము చాలమంది పద్మరత్నములు చదివిరి.

శ్రీ పొడూరు తోగయ్య, శ్రీ బొండాడ రామలింగేశ్వరరావు, డా॥ మల్లాది రామమూర్తి శాస్త్రి, శ్రీమతి అత్యాసత్యవతీదేవి, శ్రీ చెరుకూరి నరసింహంతులుగార్లు, కాలేజీకి విరాళాలు యివ్వవలసినదిగా జిల్లావాసులను హెచ్చరిస్తూ ఉపన్యసించిరి.

జయపురమహారాజాగారికి నందివాడ వెంకటరంగయ్య, సత్యనారాయణగారలు ఇక్కడ టిపార్టీ ఇచ్చారు. దాదాపు 800 మంది ప్రముఖ పౌరులు హాజరైనారు. మునిసిపల్ చైర్మన్ బొల్లా వంకట సుబ్బారావుగారు మహారాజాగారి సుగుణగణాలను స్తుతిస్తూ ప్రసంగించారు. శ్రీమతి అత్యంశారదాదేవి పాటకచ్చేరిచేసి సభికులను ఆనందపరచింది. (ఉ. వి.)

తెనాలి పురపాలక సంఘం

తెనాలి, ఏప్రిల్ 30:

తెనాలి పురపాలక సంఘం జనాబ్ అబ్దుల్ వాహబ్ సాహెబుగారి అధ్యక్షతను నేడు సమావేశమైనపుడు మహాత్మా గాంధీగారికి జబ్బుగా వున్నదని బొంబాయి ప్రభుత్వంవారు ప్రకటించినందున ఆందోళనకు కారణమగు యీ సమయములో శ్రీ మహాత్మా గాంధీగారిని త్వరలో ఎట్టి షరతులు లేకుండా విడుదల గావింపవలెనని ఏకగ్రీవముగా తీర్మానించిరి.

బిమ్మట లోకల్ బోర్డు ఇన్స్పెక్టరుగారు తెలియజేసిన ప్రకారం డ్రైనేజీ పథకపు ఖర్చు 80,000 లపైబడిన మొత్తముతో యుద్ధరుణపత్రములు కొనవలసినదిగా అజీమ్ భాయ్ సాహెబుగారు చెట్టిన తీర్మానమును ఘంటా బుల్లెయ్య చౌదరిగారు బలపరచారు. సదరు మొత్తమును గరిమి తనఖాబ్యాంకులో వుంచవలెననియు త్వరలో సదరు డ్రైనేజీని ఏర్పాటు గావింపవలెనని ఉపద్రష్ట వంకట రామయ్యగారు ప్రతిపాదించారు. మోటుపల్లి సూర్యనారాయణగారు బలపరచారు.

బుణపత్రాల కొను తీర్మానమును వోటునకు పెట్టగా అనుకూలురు 2 ప్రతికూలురు 9 మంది వోటుచేశారు. తీర్మానం వోడిపోయింది. రెండవ తీర్మానం ఆమోదింపబడింది. (స్వ. వి.)

కర్నూలు

కర్నూలు, మే 2:

స్థానిక జిల్లా మేజిస్ట్రేటుగారు 75 పౌనల బొగ్గుబస్తాకు ధర రూ 2-8-0 వంతునను, చిల్లరగా అమ్ముటకును రూ 2-8-0 వంతునను నిర్ణయించినారు.

కెయ్యి పేరు వర్తకులు 0-14-0 పెంచి యీ జిల్లానుండి యితర స్థలములకు పంపుచున్నందువల్ల జిల్లానుండి కెయ్యి పంపుదానిని నిషేధించవలసినదని కలెక్టరుగారు ప్రభుత్వమునకు వ్రాయగా యీనిర్ణయము సరియైనదికాదని ప్రభుత్వము శ్రోనిషేధించినది.

కర్నూలులో కట్టెలు దొరకకపోవుటకు తిరిగి నర్లభిపోయినది. జిల్లా హోల్సేల్ కోల్ అసోసియేషన్ స్టోర్సు డిపోలలో కూడ ఒక కట్టెపుల్ల మాత్రము లేదు. గాజులపల్లె, నెలుగు మొదలగు ప్రాంతములలో కట్టెలు విశేషముగా స్టేషనులో చేర్చియుండినప్పటికిన్ని రైల్వే అధికారులు సకాలములో వాగులు సరఫరాచేయనందున అచ్చటినుండి కట్టెలు యెగుమతిచేయుటకు వీలు లేకయున్నదని తెలియుచున్నది.

ఐ.సి.ఎస్ ఉద్యోగికేసు

రాజమహేంద్రవరము, మే 2:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, కె. అచ్యుతరామయ్య గార్లమీద నమోదైన కేసులో నిన్న ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ కె. సుబ్రహ్మణ్యము గారి ని స్పెషల్ మేజిస్ట్రేటు ఆర్. బి. టి. యస్. రాజనుయ్య ప్రాసిక్యూషను పక్షమువారిలో ఒకరిని, తరిగి నిన్న విచారించిరి.

శ్రీ కె. సుబ్రహ్మణ్యముగారు కొండవీడు అచ్యుతరామయ్యగారి తరువాత రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటు కోర్టులో శెంచిక్లాస్కుగా పనిచేసిరి. ఈ కేసుకు సంబంధించిన కొన్ని డాక్యుమెంటులను సాక్షి రుజువుచేసెను. ఈ డాక్యుమెంటులను తరువాత కోర్టులో దాఖలు చేసిరి.

కోర్టువారు ప్రశ్నింపగా కొండవీడు రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటు కోర్టులో మేజిస్ట్రేరియల్ సమాస్తాగా వున్నప్పుడు సెలవరి జరిమానాల స్టేటుమెంటులు—చాలవరకు, జిల్లా మేజిస్ట్రేటుగారికి సబుట్రెజరీ ఆఫీసరుగారి ద్వారా పంపలేదనియు, సబుట్రెజరీ ఆఫీసరుగారు ఆ స్టేటుమెంటులను తనిఖీచేసి, సర్టిఫయి చేయలేదనియు సాక్షి చెప్పెను.

గతవార మంతయు, కోర్టువారి అనుమతితో, యీ కేసులో దాఖలు చేయబడిన రికార్డులను పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు పరిశీలించుకొనిరి. ముద్దాయిలుకూడ కొన్ని రికార్డులను చూచిరి.

2 వ తేదీ విచారణ

నిన్న ప్రాసిక్యూషన్ పక్షపు 128 వ సాక్షి శ్రీ సి. అప్పారావుగారిని తిరిగి విచారించిరి. ఈ కేసు సందర్భములో ప్రత్యేకపోలీసుసిబ్బందిని నియమించిన అగ్రహారపు కోర్టులో సాక్షి దాఖలుచేసెను.

129 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా జిల్లా మేజిస్ట్రేటు ఆఫీసు సూపరింటెండెంటు శ్రీ యస్. సత్యనారాయణగారిని విచారించిరి. 1941 సెప్టెంబరు సెలవరి జరిమానాల స్టేటుమెంటులపై జిల్లా మేజిస్ట్రేటుగారి రివ్యూ యొక్క ఆఫీసు కాపీని కోర్టులో సాక్షి దాఖలుచేసెను.

ఒకటవముద్దాయి న్యాయవాది శ్రీ రావు బహద్దరు అవసరాల రామారావుగారు క్రాసుపరీక్ష చేయగా తాము ఎప్పుడూ సెలవరి జరిమానాల స్టేటుమెంటులపై రివ్యూ తయారుచేయలేదనియు, సెప్టెంబరు రివ్యూ సంగతి తమకేమియు తెలియదనియు సాక్షి చెప్పెను. అమలాపురం సబుకలెక్టరు మేజిస్ట్రేటుగారు, ముమ్మిడివరం సబుమేజిస్ట్రేటుగారు, అమలాపురం శెకండు క్లాసు బెంచికోర్టువారు పంపిన జరిమానాల స్టేటుమెంటులమీద సబుట్రెజరీ ఆఫీసరు సర్టిఫయి చేయలేదని సాక్షిచెప్పెను. సెప్టెంబరు రివ్యూలో కొన్ని పేజీలు కనిపించుటలేదనియు, ఈ విషయమై తాము కోరుకు వచ్చినదాక సర్దించలేదనియు సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి క్రాసు పరీక్ష చేయగా 1941 సెప్టెంబరు రివ్యూ 342 పేజీల రివ్యూ అనియు, అందు 108 పేజీలు కనిపించుటలేదనియు, తాము మోసపోయినట్లు కనుగొనుటలో తేలేదనియు సాక్షి చెప్పెను.

130 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా రాజమండ్రి తహశీల్దారు శ్రీ జనాబ్ లాల్ మహమ్మద్ సాహెబుగారిని విచారించిరి. రెండవ ముద్దాయి వద్దళుండి కన్ఫిషన్ స్టేటుమెంటును తీసికొనవలసినదిగా అప్పటిలో రాజమండ్రి సబుడివిజనలు మేజిస్ట్రేటుగా నున్న శ్రీ ఏ. ఉద్దండరామప్పశెట్టిగారు తమకు వ్రాసిరనియు, రెండవముద్దాయిని కలుసుకొని స్టేటుమెంటును యిచ్చుటకు పూర్వము జాగ్రత్తగా ఆలోచించి మరీ చెప్పవలసినదని హెచ్చరించి తన కాలవ్యవధిని యిచ్చితి మనియు, యింతలో యీ విషయమై యితరత్రా ఏర్పాట్లు జరిగినట్లు సబుడివిజనలు మేజిస్ట్రేటుగారు చెప్పిరనియు సాక్షి చెప్పెను.

ఒకటవముద్దాయి వకీలు క్రాసుపరీక్ష చేయగా 1941 సంవత్సరములో తూర్పుగోదావరిజిల్లా రెవిన్యూ డివిజనలు ఆఫీసర్లు, తహశీల్దార్లు యుద్ధపండు వసూళ్లలోను రాళ్ళు టిక్కట్ల అమ్మకములోను ఎక్కువగా శ్రద్ధవహించి పనిచేయుచుండిరనియు వారి మామూలుపనులు కాక యీపనులను కూడ చేయుచుండెడివారనియు సాక్షి చెప్పెను.

ముద్దాయిల స్టేటుమెంటు నమ్మదగు కేసు పోలీసు వారికి వాయిదాపడినది. (స్వ. వి.)

భర్తననుసరించినది

కవుటూరు, మే 1:

దెజనాలపాలెం కాకా కవుటూరు గ్రామములో మూతిక్కి పరమానందం అనే యువకుడు 10 దినములనుండి టైఫాయిడ్ జ్వరముచేత బాధపడి గత 29 తేదీ ఉదయం మరణించెను. అతని భార్య విధుల తొలగు స్వరలో తనశిగ్గును కలుసుకొంటు దని నిర్ణయించుకొని ఆ దినము రాత్రివారు జామున ఎవరి కంటబడకుండా దూరపలసున్న పొతబాబిలోపడి తన యువుపులను బాపుకొన్నది. ఉ. వి.

మద్రాసు కార్పొరేషను

మద్రాసు కార్పొరేషనుకు డివిజనల్ యెలెక్షనుల విషయములో రూల్సుయొక్క 4 వ రూలు క్రింద, 1944 మే 20 వ తేదీ 4 వ డివిజనులో జనరల్ సీటుకు జరుగనున్న యెన్నికకు సక్రమముగా నున్నట్లు కనపడుచున్న నామినేషనుల జాబితా దిగువ ప్రకటింపబడినది.

పూర్తి పేరు	తండ్రి, భర్త లేదా సర్పువారి పేరు, వృత్తి	నివాసము	నామినేటు కాబడిన డివిజను	నామినేషను కాబడిన స్థానపదవి (జనరల్ లేక షెడ్యూల్డు కులము)
శ్రీ జి. దొరైసామి	ఎస్. గోవిందస్వామిచెట్టి జనరల్ మర్చంటు	57/59, నల్లప్పవాడ్యార్ వీధి, చాకలిపేట.	4	జనరల్
శ్రీ పి. ఎం. గరుడపతినాయుడు	పి. కే. మరుదైముత్తునాయుడు కంట్రాక్టర్	1/1, యూసుప్పనాయకర్ వీధి, కొయుకుపేట.	4	జనరల్
శ్రీ పి. ఎస్. మరుదై	నమశివాయ మొదలియార్ మర్చంటు	65, గురువప్పచెట్టి వీధి, చింతాద్రిపేట.	4	జనరల్
శ్రీ కే. ఏ. ఎం. ఎస్. పెరుమాళ్ నాడార్	కే. అర్కుగనాడార్ మర్చంటు	పాత నెం.14/కొత్త నెం. 10, నారాయణప్పనాయక్ గార్డెన్ 6 లేన్, చాకలపేట.	4	జనరల్
శ్రీ ఎస్. వి. సుబ్బయ్యనాడార్	వెల్లాయప్ప నాడార్ మర్చంటు	2, మునిసంద మొదలివీధి, చాకలపేట.	4	జనరల్
శ్రీ ఎస్. తిరువేంగడనాయుడు	నారాయణస్వామి నాయుడు కంట్రాక్టర్	24, రామానుజ అయ్యర్ వీధి, పాతచాకలిపేట.	4	జనరల్

మద్రాసు, 2-5-1944

ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

అరవింద్

వస్త్రములు ధరించుటకు నాజూకైనవి

అవి భారతీయ వస్త్రములలో ప్రఖ్యాతి చెందినవి

చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు, క్రేప్స్, పాప్లిన్లు, నైన్‌సూక్సు, లాన్స్, మల్లులు, డోరియాలు, వాయల్సు మొదలైనవి.

కొనేటప్పుడు ఈ మార్కు గమనించండి

అరవింద్ మిల్స్ లిమిటెడ్, అహమ్మదాబాదు.

ఛైర్మన్ కస్తూరభాయి లాల్‌భాయి

AV 10

డా॥ అంబేద్కరుగారి ప్రచార విమర్శ

ఏలూరు, మే 1:

నేటి యుదయం వెన్నవల్లి వారిపేట యందు జరిగిన పశ్చిమగోదావరిజిల్లా ఆది ఆంధ్రసంఘకార్యనిర్వాహక సభయందు ఈ క్రింది తీర్మానములు గావింపబడెను. సభకు శ్రీ గొట్టుముక్కల వెంకన్న గారధ్యక్షత వహించిరి.

శ్రీ అంబేద్కరుగారు ప్రస్తుతం చేయుచున్న ప్రచారము, హరిజన సంఘాభివృద్ధికి దోహదకరమని ఈ సభవారభిప్రాయపడుచూ, ఆ ప్రచారమును, ఎదుర్కొనుటకు, అన్నివిధముల ప్రచారము చేయవలసినదని, హరిజన హరిజనేతర ప్రముఖులనీ సభవారు గోరుచున్నారు.

జిల్లాబోర్డు అడ్వైజరీ సంఘములలో హరిజనుల తరపున సభ్యులను నియమించుటలో ఈ సంఘమువారి సూచనల ప్రకారము చేయవలసినదనియు, జిల్లా బోర్డు ఉద్యోగములు వేయుటలో కమ్యూనల్ జి. ఓ. ను అమలులో పెట్టవలెననియు కోరుచూగూడ తీర్మానింపబడెను.

ప్రస్తుతము కాలేజీ విద్యార్థులైన హరిజనులు కొంతమందికే స్కాలరుషిప్పులిచ్చుచున్నందున చాలమంది చదువు మానుకొనవలసి వచ్చుచున్నదనియు, అందువలన లేబరు డిపార్టుమెంటువారు హరిజన కాలేజీ విద్యార్థులందరకూ స్కాలరుషిప్పులీయవలసినదనియు తీర్మానింపబడెను. స్వ. వి.

నెల్లూరులో రేషనింగ్

నెల్లూరు, మే 2:

నెల్లూరులో రేషనింగ్ సంబంధమున బియ్యం అమ్ముటకుగాను 21 (ఇరవై ఒకటి) డిపోలు పెట్టవలసినదిగా తీర్మానించబడెను. 8 డిపోలు కో ఆపరేటివ్ వారికిని, 10 డిపోలు హిందువులకును, 3 డిపోలు మహమ్మదీయులకును ఇచ్చునట్లు తీర్మానించిరి. నెల్లూరు జనాభా లెక్కప్రకారము నూతికి నాలుగోవంతు జనాభాకు ధాన్యము వచ్చునని తెలియుచున్నది.

12 సం॥ల పైబడిన మనిషి యొకనికి నెల్లూరు కొలతప్రకారము ½ శేరు (అర శేరు), 12 సం॥ల లోపువారికి ¼ శేరు (పావు శేరు) బియ్యం ప్రకారము సరఫరా చేయబడును.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు

రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిసైజు

కమలం1-కిరు. 1-4 కమలం 1-కి రు. 1

రాళ్లు పెట్టిన నగలు ఆర్డర్ప్రకారము చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

గనోక్వెల్

"సెగవ్యాధిని సకాలములో చికిత్స చేసి నివర్తిచేయనియెడల యావజ్జీవము అంతులేని దురవస్థలు పాలు కాగలరు. అతడు వివాహము చేసికొనిన యెడల యే పాపమెరుగని ఆతని భార్యకు కూడా వ్యాధి సంక్రమించును. పలుపాట్లుపడును. సెగ, స్రావము, మంట, చురుకు, పోటు, వాపు, మూత్రవ్యాధులను, "గనోక్వెల్" అద్భుతముగతెగ్గించును. సీసా 1-8 రు. 2-8-0 అన్ని మందులషాపులలోను దొరకును."



ఈశ్వర ఫార్మసీ, మద్రాసు

గనోక్వెల్, సెగ నివారిణి

రా బో వు మా ర్టు

రమోలా
నటించిన

మంచాలి
(తల్వార్ ప్రొడక్షన్స్ లిమిటెడ్)
జ్యోతిప్రకాశ్ - జ్ఞాని.
ప్ర భా త్
(మద్రాసు)

షో మ్ స్ 8 లీ జు.

14-వ వారము దిగ్విజయ యాత్ర

4—5—44 గురువారం నుంచి **సాగర్ టాకీస్** శుక్ర, శని, ఆదివారాలలో రోజూ 3 ఆటలు

ఇతర రోజుల్లో 2 ఆటలు.

చిత్రములో చిత్రరాజము : : ప్రకాశ్ వారి

రామరాజ్య

(లవ - కుశ)

దీని ప్రజాదరణను దిగువ సంఖ్యలే నిరూపించుచున్నవి.

బొంబాయి	37-వ వారం	పూనా	29-వ వారం
ఢిల్లీ	36 ,,	బెంగుళూరు	14 ,,
అహమ్మదాబాద్	29 ,,	హైదరాబాద్ (దక్కన్)	16 ,,

కలకత్తా, లాహోరులలో 35 వారములు జరిగినవి.

సకుటుంబ పరివారముగా తప్పక విచ్చేయుడు.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 24, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

రెక్రూటు మెంటు

బెజవాడ, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు (విమానదళము) ఎయిర్ పోర్టులో దిగువపనులయందు ట్రెయినింగుకు అభ్యర్థులను సందర్శించి సెలెక్టుచేసి కొనుటకు మేమానమున ఆయాపట్టణములకు విచ్చేయుదురు.

నైట్లైన్ ఆపరేటర్లు.	ఫయిట్ మెకానిక్కులు.
ఇన్స్ట్రుమెంటు రిపేరర్లు.	షీట్ మెటల్ వర్కర్లు.
ఆర్మరరు.	గుమాస్తాలు.
యెలెక్ట్రీషియనులు.	ఫోటోగ్రాఫర్లు వగైరా.

పట్టణము.	సందర్శించు స్థలము.	తేదీలు.
కాకినాడ	ట్రావెలర్సు బంగాళా	మే 8 (మధ్యాహ్నము) 9, 10, 11, 12, 13.

దరఖాస్తుదారులు తమ విద్యారదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను. 18 నుండి 38 సం॥ లోపు వయసుగల పురుషులు అర్హులగుదురు.

జాగ్రతగా వుండండి

...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్‌స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశిరకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కడల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by
E. S. PATANWALA, BOMBAY. 12.
SOLE AGENTS:-

PATANWALA LTD.
BOMBAY. 3.

మే డే ఉత్సవములు

రాజమహేంద్రవరములో నిషేధము

రాజమహేంద్రవరము, మే 2:

రాజమండ్రి టవున్ కమ్యూనిస్టు కమిటీ వారును, 15 కార్మిక సంఘముల వారును మే డే ఉత్సవము జయప్రదముగా జరుపుటకు చక్కని ఏర్పాటులు గావించిరి. ఉత్సవములను, సభలను నిషేధించుచు స్థానిక పోలీసువారు రాజమండ్రి టవున్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శులను శ్రీ జి. బాలాజీవాసుగారికి నోటీసును అందజేసిరి.

శ్రీ వి. వి. నరసింహం ఎం. ఎల్. ఏ. గారు డా॥ అంబేద్కరు గారికిని, అధ్వయి జరు శ్రీ డి. యస్. స్ట్రాధీ గారికిని "స్థానిక పోలీసువారు మే డే సభను నిషేధించి లేదుయూనియను కార్యక్రమము నకు అడ్డు తగులుచున్నారు. దేశరక్షణకు ఆటంకము కలిగించుచున్నారు. చర్య తీసికొనవలెను." అని తంతి వార్త నంపిరి. స్వ. వి.

పిఠాపురంలో

మే 2: నిన్న ఉదయం కార్మిక పేటలో మే దినోత్సవం శ్రీ పెండ్యాల రామబ్రహ్మంగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది. సభలో యస్. వి. కృష్ణగారు కార్మిక సమస్యలపై ఉపన్యసించిన పిదప "జాతీయ నాయకుల విడుదల వెంటనే జరగాలి. అలా జరిగి జాతీయ ప్రభుత్వం ఏర్పడినప్పుడే భారతజాతి అంత పెద్ద ఎత్తున జపానును ఎదుర్కొనగలిగే అవకాశం కలుపుతుందని నమ్ముతున్నాము" అని తీర్మానించిరి.

బాపట్లలో

మే 2: మేదినోత్సవముల సందర్భమున పట్టణ కమ్యూనిస్టు కమిటీ, లోకల్ బోర్డు రైల్వే పనివారి సంఘములు, రైతుసంఘముల యాజమాన్యము క్రింద నిన్న బి. వి. నరసింహారావుగారి అధ్యక్షతను కొట్లబజారులో బహిరంగసభ జరిగెను. శ్రీరాములు, లక్ష్మీపతిగార్లు మాట్లాడిరి.

ఇతర ప్రాంతాల్లో

తెనాలి, ఏలూరు, బందరు, బెజవాడ, మామిడూరు, తేలప్రోలు, అద్దంకి, పూటుకూరు, గూడూరు, కొల్లపాలెం, పెడనబల్లి పరు), కాకర్లమూడి మండలము ప్రాంతములలో కమ్యూనిస్టుపక్షమువారు మే దినోత్సవముల జరిపినట్లు వార్తలు వచ్చినవి.

ఈ ఏడు బెంగాలులో మోమం ఉండదు

కలకత్తా, మే 3:

1944 మోమం వుండదని బెంగాల్ ప్రభుత్వం ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నది. "నేడు బెంగాల్ అంతటా బియ్యంధరవరలను బట్టి చూస్తే పరిస్థితి ఆశాజనకంగా అగపడుతున్నది. గత మార్చి మాసంలో మొదట బియ్యంధర హెచ్చింది, వెంటనే మరీ హెచ్చుతూ పోయింది. 1944 మార్చిలో బియ్యంధర నిలకడగా వున్నది. అనేకజిల్లాలలో ధర క్రమంగా తగ్గుతున్నది. బెంగాల్ ప్రభుత్వం అవలంబించిన ఆహారవిధాన ఫలితమే ఇది.

మదరాసు రేడియో

6-5-1944 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 ఆర్. యస్. లోకయ్య (క్లారియనెట్) మ॥ 1-40; 3-0 రికార్డులు. 2-30; రా॥ 7-0 అదాంసాహెబు. సా॥ 5-30; రా॥ 10-0 కే. సుబోధన. 7 54 టి. చౌడయ్య (ఫిడేలు) 9-45 వర్తమాన విషయాలు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 గేయమాలిక. 7-0 శక్రవారం పరిశీలన. 7-10 ద్రౌపదీ వస్త్రాపహరణము (పురాణకాలక్షేపం) 7-25 తెలుగులో వార్తలు.

7-5-1944 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; తంగం అయ్యాదురై. 9-0 హాస్యవల్లరి (తెలుగు) 9-30 నటి మురళి (తమిళం) మ॥ 1-0 వి. సెడుంబేవి. మ॥ 1-40. 3-0 రికార్డులు. 2-10; రా॥7-15 ఆర్. నీలకంఠన్ 2-30 ఏ. బి. ఆర్. భట్టాచార్య. సా॥ 4-30 పిల్లలకై ప్రసారం. (తెలుగు) 5-30; రా॥ రా॥ 8-45 వి. వి. ధనలక్ష్మి (ఫిడేలు) 7-45 శ్రోతల పరిచయం. 8-0 జి. యస్. పంచనాథన్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-25 తెలుగులో వార్తలు. రా॥ 9-20 జి. యస్. పంచనాథన్.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

కీ॥ శే॥ ఏనుగ రాఘవ రెడ్డిగారు

చిత్రపట ఆవిష్కరణోత్సవం

నెల్లూరు, మే 1:

కీ॥ శే॥ ఏనుగ రాఘవరెడ్డి (నెల్లూరు కాంగ్రెసు అధ్యక్షులు) గారి చిత్రపటము (28-4-44) సాయంకాలము 6 గంటలకు, టౌనుహాలు నందు శ్రీ పాకాల రాజమన్నారు నాయుడు అధ్యక్షతను జనరలుగారు ప్రతిష్ఠించిరి. సభకు శ్రీ ముంగిమూరి సుబ్బరావుగారధ్యక్షతి వహించిరి. సభకు నెల్లూరు జిల్లా నలుమూలల నున్నపక్షముల ప్రముఖులు, విద్యార్థులు విచ్చేసిరి. సభకు రాజాలనందులకు చింతిలుచూ లేడిగారి గుణగణములు, సేవ, త్యాగమును ప్రశంసించుచు మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సంకటరమణరావు నాయుడు గారు, నెల్లూరు జిల్లాజడ్జి శ్రీ జార్జిసన్, సబ్‌జడ్జి తుటీ వాసునాయుడు, డా॥ కట్టు ఆర్కాటు స్వామిముదలియార్, రావుబహదూర్ రామమూర్తి, డాక్టరు. డి. వి. సుబ్బారెడ్డి, (వైజాగ్) బి. రామచంద్రారెడ్డి, వాకాటి వీరారెడ్డి, వగైరాగార్లు సందేశములనంపిరి. శ్రీ రెడ్డిగారి ఛాయాచిత్రమును స్థానిక సంఘాధ్యక్షులు టవున్‌హాలు ట్రస్టుబోర్డువారికి సమర్పింపగా, బోర్డు అధ్యక్షులు శ్రీ కేబాల లక్ష్మీనరసారెడ్డి గారు పటము కృతజ్ఞతాపూర్వకముగా స్వీకరించుచు రెడ్డిగారివంటి సుప్రసిద్ధ దేశారాధకులన్ను అఖండ బ్రహ్మచర్య దీక్షాపరులును, ధర్మబద్ధులును త్యాగమూర్తియునను కీర్తిశేషులు శ్రీ రాఘవరెడ్డిగారి ఛాయా చిత్రము ఈ పురమందిరములో ప్రతిష్ఠింపబడుట మిక్కిలి ప్రశంసనీయమని పిరి.

స్వర్గీయ రెడ్డిగారు బీద విద్యార్థులకు ముఖ్యముగా హరిజనులకు విద్యా వేతనముల నొసంగుచు హరిజనులను ఎక్కువగా ఆదరించి అనేక వసతులనుగూడా చెప్పచూ, రెడ్డిగారిపేరట విద్యావేతనముల నిచ్చుటకు నిధి నిలోగు చేయుచున్నామని యు, యిందు కొరకు యాభైమంది చందాలు పంపించి సహాయపడవలసినదిగా, స్మారకసంఘ కన్వీనరు శ్రీ పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి సభికుల నర్థించిరి.

కీ॥ శే॥ రాఘవరెడ్డిగారిచే పోషించి పెంచబడిన హరిజనుడు శ్రీ అయ్యన్నగారు "పంచబాష్పములు" చదివిరి.

రెడ్డిగారి జీవితసంగ్రహము

1881 జూన్‌లో బుచ్చిరెడ్డిపాళెంలో జన్మించిరి. 1901 బి. ఏ పట్టాన్ని పొందిరి. ప్రప్రథములుగా ఉత్తీర్ణులై స్వర్ణపతకము బడసిరి. న్యాయశాస్త్రములో అఖండ ప్రజ్ఞతోటి పార్టీలకు కృషి చేసిరి. స్వార్థాదు. ఆడినమాట తప్పని ధర్మదాత. రాజకీయ బాధితులకు హరిజనులకు, బీదవిద్యార్థులకు పట్టుగొమ్మ. జీవితపర్యంతము నిష్కళంక బ్రహ్మచర్యము గడపిన, అభినవ భీష్ములు. వాతిక సంవత్సరములనుండి ప్రతిసంవత్సరం తప్పక జాతీయ మహోత్సవ హాజరగుచు, జిల్లా కాంగ్రెసునకు అధ్యక్షులై తన స్వగృహమున కడికిట్టి నూలు వస్త్రములనే ధరించినట్టి నిరాడంబర దేశభక్తుడు. ఇట్టి సుప్రసిద్ధ నాయకుల జీవితము శాశ్వతములు, మన కాదర్శములని ప్రశంసించుచు అధ్యక్షులు సభ ముగింపుజేసిరి.

నైజాంలో 'టూరింగ్' కన్నాస్పత్రి

హైదరాబాద్, (దక్కన్) మే 4:

ఒక 'టూరింగ్' కన్నాస్పత్రిని నైజాము ప్రభుత్వం స్థాపించ బోతున్నది. అందుకై 40,000 రూపాయల వ్యయాన్ని ప్రభుత్వం శాంక్షను చేసింది. మొదట తాలూకాలలోకి, తర్వాత మారుమూల గ్రామాలలోకి వెళ్లి, ప్రజలకు ఈ కన్నాస్పత్రి ద్వారా చికిత్సా సౌకర్యం కలుగజేయవలెనని సంకల్పం.

హైదరాబాదు పత్రికా సలహాబోర్డు

హైదరాబాదు, మే 3:

పదినుండి సభ్యులతో కూడిన పత్రికా సలహాబోర్డు నొకదానిని స్థాపింప నిజాం ప్రభుత్వమువారు నిశ్చయించిరి. ఈ పదిమందిలో మన్సరు అధికారులుగానంగరు.

అ. ప్రె.

జమ్మలమడుగు గుడ్డవర్తక సంఘము

ఏప్రిల్ 30: జమ్మలమడుగు క్లాత్ అండు గూడ్స్ మర్చంట్స్ అసోసియేషనువారు ఏప్రిల్ 30 వ తేదీన సమావేశము ప్రకృతము మిల్లుమూల, రాతినార, రంగులు, లగింప కుండుటచే ఈ విషయమై చర్చించి త్వరలో పై మూడు సరుకులను ప్రభుత్వమువారు సర్దుబాటు చేసి సెలవు సప్లయి చేయుచు లాగున అధికారులను వ్రాత మూలముగా ప్రార్థింపవలెనని తీర్మానించిరి.

నరోజినీదేవికి బిరాపురం కుమారరాజు విజ్ఞప్తి

మదరాసు, మే 3:

పిఠాపురం కుమారరాజా గారు శ్రీమతి సరోజినీనాయుడుకు బహిరంగలేఖ వ్రాయుచు యిట్లు చెప్పుచున్నారు:—

"ప్రస్తుత పరిస్థితులు దేశప్రజలకు మితిలేని ఆగ్రహము కలిగించినవి. కాంగ్రెసువాదులు, కాంగ్రెసేతరులు అను భేదము లేకుండ ప్రతి భారతీయుడు స్థితిగతులు దుర్భరముగా నున్నవని తలచుచున్నాడు. అవమానకరమగు దాస్యశృంఖలములనుండి విముక్తియగుటకు ప్రతి భారతీయుడు పరితపించుచున్నాడు.

"కేంద్రమున జాతీయప్రభుత్వ మేర్పడుటయు, రాష్ట్రములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వములు నెలకొల్పుటయు తప్పనిసరియై యున్నది బ్రిటిషు అధికారులకు విజ్ఞప్తి గావించుటవల్ల ప్రయోజనము లేదు. కావున, మీపక్షమువారిదివరకే కేంద్రశాసనసభలో చేసినట్లు ముఖ్య రాజకీయపక్షములవారితో చేతులు కలిపి ఎంత కొద్దియైనను సరే బ్రిటిషువారి చేతులనుండి అధికారమును లాగుకొనుడు. రాజప్రతినిధియు, గవర్నరులును అధికారమును ప్రజాప్రతినిధుల హస్తగతము చేయవలెనని యితర శాసనసభ్యులు కోరుచున్న కోర్కెలో మీ శాసనసభ్యులుగూడ కలియునట్లుచేసి అధికారమును బ్రిటిషువారి చేతులనుండి లాగుకొనుడు. నూతన రాజ్యాంగ విధానమును నిర్మింపవలసిన అవసరము లేకపోవుటవల్లను, ద్రోహమునకు గురియైన ప్రపంచ మానవకోటి మరియొక ద్రోహమును సహింపదు గనుకను ఈ కోర్కెను అధికారులు నిరాకరించుటంత సులభముకాదు. కార్యకర్తల నిర్వాణములలో మీ పక్షమువారు పాల్గొనజాలకపోయినను ఏదో ఒకవిధమైన ప్రజాప్రభుత్వ స్థాపనమునకైనను వారు తోడ్పడవలసియున్నది. విదేశప్రభుత్వముకంటె ప్రజాప్రభుత్వము సర్వదా ఉత్తమమైనది కదా!"

అ. ప్రె.

మార్షల్ టిటోకు బ్రిటన్ సహాయం

లండన్, మే 3:

యుగోస్లావియాలో మార్షల్ టిటో సైన్యాలకు ఆహారం, ఆయుధాలు, మందులు పంపే సంగతి గురించి టిటో ప్రతినిధులకు, ఆంగ్ల మిలిటరీ అధికారులకు సంప్రదింపులు జరుగుచున్నవి. యుగోస్లావియావారు జనాన్ని ఖాళీ చేయించడానికి బ్రిటను తోడ్పడవలెనని టిటో ప్రతినిధుల కోరిక. మిలిటరీ, సాధారణజనం అనే భేదం పాటించక, జర్మనులు యుగోస్లావియా జనపదాలపై బాంబులు వేస్తున్నారట.

జర్మనీకి బల్గేరియా విమానసప్లయి

కైరో, మే 3:

1939 నుంచీ జర్మనీ బల్గేరియాకు సప్లయి చేసిన ఫైటర్ విమానాల నన్నిటినీ జర్మనులు తిరిగి బల్గేరియాను బలవంతపెట్టి అరువుగా తీసుకున్నారని తెలుస్తున్నది.

ఈ ఫైటర్లను జర్మనీ రుమేనియా రంగంలో వినియోగించి రష్యన్ బలములను ఢీకొంటుంది. రష్యారంగంలోని దిట్టలైన జర్మన్ నైమానికులను పశ్చిమరంగంలోకి పంపిస్తుంది.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 4:—

చేదుపెసర: (531 పౌ॥ బా॥ 1 కి ఎత్తుపోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినప్పు ఢిల్లీ మద్రాసు ధరలు 72-0-0 నుండి 73-0-0 ఆవిమువెల 70-0-0; 71-8-0 పెదుపెసర మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి పెక్కురకం 160-0-0 ఎత్తుపెల్లర్ పేర్పాటు తుతోపహా 166-0-0 టు 167-0-0 పెంకాయ మూడె 38 పౌనుగం డబ్బా 1 కి 17-0-9 కొప్పరి కాయలు (పిలోసు రకం) 1100 కి 130-0-0, 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0, 105-0-0; అయిదుము (మిల్ డిలివరి) ఎత్తు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 201-0-0;

చక్కెర: కాన్పూరు 48-3-3, 49-8-3.

ధాన్యపు ధరలు: పంజాబు జనగలు 215 32-14-3; పంజాబుపెసగపప్పు 215 37-4-3 కందులు 205 పౌ॥ 32-0-9; ఉడ్డులు 225 పౌ॥ 32-8-9.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే నెల 3:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.08/21.08 జూలై 20.55/20.55; అక్టోబరు 19.91 19.91 డిసెంబరు 19.69/19.69 జనవరి 19.61/19.61 మార్చి 19.48 / 19.48 మిడ్లింగ్ హోలరు 21.50

జూలై	(గరిష్టధర)	20.56
	(కనిష్టధర)	20.47

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20.50
నిన్న	,,	20.58
నేటి ముగింపు వెల		20.55
నిన్న	,,	20.51

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	లోషనాలు
రంగులు.	ఎసెన్సులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదింప గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

మచిలీపట్టణం.

18-వ వాటాదార్ల సమావేశము

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ వాటాదార్ల సాధారణ సమావేశము మచిలీపట్నం, ఆంధ్ర ఇన్సూరెన్సు భవనములలో ది 27-5-44 శనివారం సాయంకాలము గం 5-30 లకు యీ క్రింది విషయములను చర్చించుటకు, జరుపబడునని ఇందుమూలముగా నోటీసు యివ్వబడినది.

1. 1943 సంవత్సరం తాలూకు ఆడిట్ చేయబడిన లెక్కలను ఆమోదించుట.
2. 1944 సంవత్సరం తాలూకు లెక్కలను తనిఖీచేయుట. ఆడిటర్లను నియమించి, వారికి ఫీజును నిర్ణయించుట.
3. రిటైరుఅయ్యే డైరెక్టర్లప్లానే. తిరిగి డైరెక్టర్లను ఎన్నుకొనుట.

కంపెనీయొక్క ట్రాన్స్ఫర్ పుస్తకములు 1944 సంవత్సరం మే 14-వ తేదీ మొదలు 31 తేదీవరకు మూసియుంచబడును.

బోర్డు అనుమతిని
ధూర్జటి సుబ్రహ్మణ్యం,
కార్యదర్శి.

బందరు,
4—5—44

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

మెంబర్లకు నోటీసు

రు 50/-లు చెల్లించబడిన 20,000 వాటాలమీదనున్నూ, రు 25/-లు చెల్లించబడిన 28,000 వాటాలమీదనున్నూ వాటా 1-కి రు 10/-లు వంతున 1944 ఏప్రిల్ 22 వ తేదీవరకు బ్యాంకుయొక్క సదరు వాటాలు కలిగియుండి, తమ పేర్లు బ్యాంకు పుస్తకములలో నమోదై యున్న మెంబర్లనుండి 'కాల్' ధనము వసూలుచేయుటకు బ్యాంకు డైరెక్టర్లు తీర్మానించియున్నారు. సదరు 'కాల్' ధనము 1944 జూన్ 15-వ తేదీకి బాటసరాగ చెల్లించబడవలయును. అది 1944 జులై 1-వ తేదీనుండి డివిడెండుకు అర్హత కలిగియుండును. 'వైన విపరించినదానికి 'కాల్' నోటీసులు మెంబర్లకు వ్రాయబోవు పంపబడును.

ఇకముందు తిరిగి 'కాల్' ధనము కోరుటగాని, క్రొత్తగా వాటాలు జారీ చేయడముగాని డైరెక్టరులు జరుప దలంచలేదని బ్యాంకు మెంబర్లకు తెలియజేయడమైనది.

బోర్డువారి అనుమతిని
ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

మద్రాసు,
4-5-1944.

వివరములకు:
నహల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, వైథోని, బొంబాయి.
సాదర్ బజారు, ఢిల్లీ.

KM 25

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.